

2 లో..

వచ్చే మూడురోజులు భారీ వర్షాలు

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 12- 08- 2025 | సంపుటి : 15 | సంచిక : 358 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## సింగరేణి కార్మికుల ఆశీస్సులు ఉంటాయి

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ప్రజాభవన్ వేదికగా సోమవారం సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి లక్ష రూపాయల చొప్పున కోటి ఏనుబై లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉపముఖ్యమంత్రి హాజరై ప్రసంగించారు. మానవ వనరులు అతి ముఖ్యమైనవి అవి బలమైన పెట్టుబడులని, ఆ మానవ వనరులను సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద

మిగతా 2వ పేజీలో..



## కొత్త ఐటీ బిల్లు!

- కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- ఎలాంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటు
- స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు సోమవారం లోక్‌సభ ఆమోదం తెలిపింది. సెలక్షన్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు కొత్త బిల్లును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశపెట్టారు. బిహార్ ఓటర్ల సమగ్ర

మిగతా 2వ పేజీలో..

## కాంగ్రెస్ పాలనలో ఆర్థిక వ్యవస్థ పతనం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- కాగ్ నివేదిక ఆధారంగా ఆర్థిక పతనం 10,583 కోట్లు
- సీఎం రేవంత్ ప్రభుత్వ అసమర్థత మరోసారి బయటపడింది
- తిరిగి గాడిలో పెట్టడానికి ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పాలి?



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :**

కాగ్ నివేదిక ఆధారంగా కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక పతనం, రూ. 10,583 కోట్ల లోటు, రూ. 20,266 కోట్ల అప్పులపై విమర్శలు. కాంగ్రెస్ పాలనలో మిగులు బడ్జెట్‌లో ఉండాల్సిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పతనమై పోయింది. కాగ్ నివేదికతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థత మరోసారి బయటపడిందని బీఆర్ఎస్

మిగతా 2వ పేజీలో..

## ముగ్గురు మీటింగ్!

- ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్, హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు
- కాళేశ్వరం నివేదిక ఇతర అంశాలపై చర్చ
- బిజెపిలో విలీనం అంటూ వస్తున్న ఇవార్తలపైనా ఆరా



2 లో..



## అలిగిన హైడ్రా మార్షల్స్

- వేతనాల విషయంలో బెట్టు
- విధులకు కాసేపు దూరం
- కమిషనర్ రంగనాథ్ బుజ్జగింపు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

రాష్ట్ర ప్రభుత్వం జీతాలు తగ్గించడంపై హైడ్రా మార్షల్స్ ఆందోళన చేపట్టారు. విధులను బహిష్కరించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా కంట్రోల్ రూమ్ సేవలతోపాటు ట్రైనింగ్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. ఈ విషయంపై

మిగతా 2వ పేజీలో..

## బీసీ బిల్లు ఢిల్లీలో పెండింగ్!

- రాష్ట్రపతి వద్ద బిల్లు ఉందన్న మంత్రి శ్రీధర్‌బాబు
- బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ మాటలు నమ్మరు
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం
- స్పీకర్ పరిధిలో పిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం
- కరీంనగర్‌లో మీడియా సమావేశంలో మంత్రి వెల్లడి



**కరీంనగర్ - నీలగిరివార్త :**

మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతంకాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం

మిగతా 2వ పేజీలో..

### బీసీ బిల్లు.. ఎలా?

- సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ
- బిసి రిజర్వేషన్లు, ఇతర అంశాలు, పరిస్థితులపై చర్చ



2 లో..

## 14న కరీంనగర్‌లో బిసి భేరీ

- బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర
- ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రులు



**కరీంనగర్ - నీలగిరివార్త :**

బిసిల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మాజీమంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ ఆరోపించారు. బిసిలకు న్యాయం జరగాలంటే తమిళనాడుతరహాలో పోరాడాలని తాము కాంగ్రెస్‌కు సూచించినట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఈనెల 14న కరీంనగర్‌లో 'బిసి కదనభేరి' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభకు సంబంధించిన సన్నాహక సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. మంత్రి తలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. అధికారంలోకి వస్తే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని, ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇప్పుడు కేవలం ఓ తీర్మానం చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. కుల గణన, 42 శాతం రిజర్వేషన్ల అంశాలపై లోక్‌సభ ఎన్నికలకు ముందు హడావిడి చేసి ఇప్పుడు ఏమీ చేయడం లేదని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి బిసిల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించవద్దని డిమాండ్

మిగతా 2వ పేజీలో..

## లక్షణంగా చదువుకోండి!

- సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి ప్రభుత్వం అండ
- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం' పథకం ద్వారా సాయం
- మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి



**హైదరాబాద్- నీలగిరివార్త :**

సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' కిందసివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఐఏఎస్

మిగతా 2వ పేజీలో..

## పాక్‌కు భారత్ భయపడదు

- పాక్ ఆర్మీచీఫ్ అణు ప్రేలాపనలు
- పాక్ కుతంత్రాలను ప్రపంచం గమనిస్తోంది
- తిప్పి కొట్టిన భారత విదేశాంగ శాఖ



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్.. అక్కడి నుంచే భారత్‌పై అణు బెదిరింపులకు పాల్పడి క్రమంలో ఆయన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని దుయ్యబట్టింది. అమెరికా అండ చూసుకుని ఇప్పుడు దాయాది తన అసలు రంగు చూపిస్తోందని మండిపడింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ దీనిపై ప్రకటన విడుదల చేసింది. అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటే. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టమవుతోంది. అక్కడ సైన్యం, ఉగ్రమూకలతో చేతులు కలిపింది. అమెరికా గడ్డపై మునీర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విచారకరం. అయితే, ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదు. దేశ భద్రత కోసం

మిగతా 2వ పేజీలో..

## ఏదున్నా కూసోని మాట్లాడుకోవాలె

- సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి
- షూటింగ్‌ల నిలిపివేత సరైన నిర్ణయం కాదు
- కలిసి చర్చించుకోవాలని కార్మిక సంఘాలకు మంత్రి సూచన



**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పట్టువిడుపులతో ఉండాలని నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఒకరి ఇబ్బందులను మరొకరు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీ వేసుకోవాలని.. నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులు మంగళవారం మరోసారి చర్చించుకోవాలని

మిగతా 2వ పేజీలో..



## పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు

- వెల్లడించిన తెలంగాణ విద్యా శాఖ

2 లో..

## కుక్కలను పట్టుకోండి!

- వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి
- ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు
- తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు
- ఢిల్లీ అధికారులకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఢిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ ప్రక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన



మిగతా 2వ పేజీలో..

## పనికి రాని పార్టీలు మరిన్ని!

- నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు చేరిక
- రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఇసి




**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇటీవల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్‌లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు వేసే ప్రక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు- ఈసీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి

మిగతా 2వ పేజీలో..

## మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నారు

**హైదరాబాద్- నీలగిరివార్త :** తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, ఇది వాస్తవమని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అయితే ఆ హామీని అధిష్ఠానం అమలు చేయలేదని వాపోయారు. ఈ విషయంలో తనను రాష్ట్రంలోని ముఖ్య నేతలే అడ్డుకుంటూ అవమానిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇందులో వాస్తవాన్ని ప్రజలకు వివరించిన భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నానన్నారు. తెలంగాణ సమాజం ఆకాంక్షలు నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆకాంక్షించారు.

## సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ భేటీ

### బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ

**హైదరాబాద్-నీలగిరివార్త :** తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ నేతలఅభిప్రాయాలను పరిగణనలోకి తీసు కోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వే షన్లు, స్థానిక ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు.

## వచ్చే మూడురోజులు భారీ వర్షాలు

### హెచ్చరించిన భారత వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశవ్యాప్తంగా వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారిపోతోంది. ఈ క్రమంలోనే భారత వాతావరణ శాఖ దేశంలోని పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో వచ్చే మూడు నుంచి ఏడు రోజులవరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనవసర యాత్రలు చేయొద్దని ఐఎండీ అధికారులు సూచిస్తున్నారు.

## పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు

**హైదరాబాద్- నీలగిరివార్త :** పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా? లేదా? అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఉత్కంఠకు విద్యాశాఖ తెరదించింది. పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది నవంబర్‌లో ప్రభుత్వం జీవో జారీ చేసింది. అయితే ఇటీవలే ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తాయి. దీంతో విద్యాశాఖఅధికారులు పునరాలోచనలో పడ్డారు. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు కూడా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూశారు. దీంతో పాత విధానాన్నే కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాత విధానం ప్రకారమే 20 శాతం ఇంటర్నల్ మార్కులు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## 14న కరీంనగర్‌లో బిసి భేరీ

మొదటిపేజీ తరువాయి..

చేశారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్‌ఎ గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పుడు మోసపూరిత నాటకాలు ఆడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ప్రధానిని, రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నించారా? అని ప్రశ్నించారు .వంద మంది ఎంపిలు ఉన్న కాంగ్రెస్ పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. బిసిలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించింది, ఆర్‌టిసి ఛైర్మన్‌గా, హైదరాబాద్ మేయర్‌గా బిసిలకే అవకాశం ఇచ్చింది కెసిఆర్ అని గుర్తుచేశారు. మంత్రులుగా కూడా బిసిలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చింది గత ప్రభుత్వమేనని చెప్పారు.

## పాక్‌కు భారత్ భయపడదు

మొదటిపేజీ తరువాయి..

ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం అని విదేశాంగ శాఖ తమ ప్రకటనలో వెల్లడించింది. అంతకుముందు కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి వర్గాలు కూడా దీనిపై స్పందించాయి. పాక్ మిలిటరీకి అమెరికా మద్దతిచ్చినప్పుడల్లా.. వారు తమ నిజస్వరూపాన్ని బయటపెడుతూనే ఉంటారు. పాక్‌లోప్రజాస్వామ్యం లేదని దీన్ని బట్టి చూస్తే తెలుస్తోంది. ఆ దేశాన్ని సైన్యమే నియంత్రిస్తోంది. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది అని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

## కుక్కలను పట్టుకోండి!

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తం చేస్తూ ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది. అయితే, జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దివాలా 'ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా?' అని ప్రశ్నించారు.

## పనికి రాని పార్టీలు మరిన్ని!

మొదటిపేజీ తరువాయి..

ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ- చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు- తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించినట్లు- వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.

## ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్, హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు

**గజ్వేల్- నీలగిరివార్త :** కాళేశ్వరం నివేదక తరవాత మాజీ సిఎం, బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ వరుసగా పార్టీ ముఖ్యులతో భేటీ అవుతున్నారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్ హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు సమాచారం. రూ.లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు విచారించిన ఈ కమిషన్.. ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్ తోపాటు పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం.

# సింగరేణి కార్మికుల ఆశీస్సులు ఉంటాయి

మొదటిపేజీ తరువాయి..



ఎత్తున ఉపయోగపడతారని సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి సివిల్స్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆర్థిక సహాయం అవసరమైన సదుపాయాలు చేస్తే లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఉపముఖ్యమంత్రి తెలిపారు. సివిల్స్ సాధించేందుకు సిద్ధమవు తున్న అభ్యర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అభ్యర్థులకు మనో ధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని డిప్యూటీ సీఎం తెలిపారు. మెయిన్స్‌కు ఎంపికైన 180మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము అని ఇంటర్వ్యూకి ఎంపికైన అభ్యర్థులుకు కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం అని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా అందులో పది మంది సివిల్ సర్వీసెస్ కి ఎంపికయ్యారని వివరించారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం, ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుందిని వేలాది మంది రాష్ట్రంలో పనిచేసినా ఎస్.ఆర్ శంకరన్, పార్థసారథి, మాధవరావు వంటి కొద్ది మంది పేర్లు మాత్రమే జనం గుండెల్లో నిలిచిపోయారు అని గుర్తుచేశారు. నిబద్ధతతో సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ప్రభుత్వాలు ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. ఎస్.ఆర్ శంకరన్ సాంఘిక సంక్షేమ శాఖలో సెక్రటరీగా ఉన్నప్పుడు చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ఉపయోగపడ్డాయి అన్నారు. 45000 వేలకు పైబడి ఉన్న సింగరేణి కార్మికులు సింగరేణి సంస్థను బతికిస్తూ పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. మీ ప్రయత్నంలో, విజయంసాధించే క్రమంలో సింగరేణి కార్మికుల ఆశీస్సులు మీకు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అనంతరం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని వీటిలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీవంటివి ఉన్నాయని, రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్స్ కు ఎంపికైతే రాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుంది అన్నారు. రాష్ట్ర రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో జరుపుతున్నామని, ఈ పథకం సహాయంతో సివిల్స్ లో విజయం సాధించి, పరిపాలన విభాగంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ సివిల్స్‌కు ఎంపికైన తర్వాత కూడా ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ప్రతి నిత్యం శ్రమించాలని పిలుపునిచ్చారు. మెయిన్స్‌కు సన్నద్ధం అవుతున్న వారు ప్రతీ నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్‌లో విజయం సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన పైనే పూర్తి దృష్టి సారించడం కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఎక్కువ మంది ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించి, లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. సమాజ సేవా కార్యక్రమాలలో సింగరేణి భేష్ అని కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేల ప్రశంసలు అందించారు. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంతో పాటు సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో అనేక సామాజిక బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుందని. విద్య, ఉపాధి అవకాశాల పెంపుదలకు కంపెనీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్ తదితరులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొ ట్రు, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, అధికార సంఘం నాయకులు లక్ష్మీపతి గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఐటీ బిల్లు!

మొదటిపేజీ తరువాయి..

సవరణపై విపక్షాలు ఆందోళన నిర్వహిస్తుండటంతో సభలో బిల్లుపై చర్చకు తావులేకుండా పోయింది. బిల్లు ప్రవేశపెట్టిన కొన్ని గంటల్లోనే ఎలాంటి చర్చా జరగకుండానే మూజువాణి ఓటుతో సభామోదం పొందింది. బిల్లు పాసైన అనంతరం సభ మంగళవారానికి వాయిదా పడింది. ఈ బిల్లును రాజ్యసభ ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రపతి ముందుకు వెళ్తుంది. రాష్ట్రపతి ఆమోద ముద్రతో కొత్త చట్టంగా మారి 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆరు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961 స్థానంలో లోక్‌సభలో కేంద్రం ఆదాయపు పన్ను బిల్లు, 2025ను ప్రవేశపెట్టింది. దానిపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో బిల్లును సెలెక్ట్ కమిటీ-కి పంపించింది. బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని పార్లమెంటు సెలెక్ట్ కమిటీ ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం కొత్త ఆదాయపు పన్ను బిల్లు-2025ను ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సెలెక్ట్ కమిటీ సిఫార్సులన్నింటినీ దాదాపుగా ఆమోదించినట్లు మంత్రి వెల్లడించారు. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి 66 బడ్జెట్లలో ఎన్నో సవరణలు జరిగాయి. సంక్లిష్టంగా తయారన ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్లో ప్రభుత్వం పేర్కొంది. ఈ నేపథ్యంలో కొత్త బిల్లును రూపొందించారు. సవరించిన కొత్త బిల్లు దశాబ్దాల నాటి పన్ను నిర్మాణాన్ని మరింత సులభతరం చేస్తుందని, వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు, అనవసరమైన వ్యాజ్యాలను నివారించడానికి సహాయపడుతుందని బైజయంత్ పాండా అన్నారు. ఇక క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెన్స్ బిల్లును, నేషనల్ యాంటీ- డోపింగ్ సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ పాలనలో ఆర్థిక వ్యవస్థ పతనం

మొదటిపేజీ తరువాయి..

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఒక్క సంక్షేమ పథకాన్ని అమలుచేయకుడా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా, విద్యార్థులకు మంచి భోజనం పెట్టకుండా అప్పులు తెచ్చి ఏం చేస్తున్నారో ప్రభుత్వం బయటపెట్టాలని కేటీఆర్ ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల అమలు సంగతేమో కానీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మాత్రం కాం గ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా ఖతం పట్టిం చిందని మండిపడ్డారు. కాగ్ ఇచ్చిన తాజా నివేదికలోని అంశాలను ప్రస్తావించిన కేటీఆర్, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారిందని విమర్శించారు. కాగ్ నివేదిక ప్రకారం, రాష్ట్ర ఆదాయం పడిపోవడంతో పాటు అప్పులు భారీగా పెరిగాయన్నారు. మిగులు బడ్జెట్‌తో ప్రారంభమైన తెలంగాణ, ఇప్పుడు రూ.10,583 కోట్ల రెవెన్యూ లోటును ఎదుర్కోవడం కాంగ్రెస్ అసమర్థ పాల నకు నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు. పన్నేతర ఆదాయం కూడా దారుణంగా పడిపోయిందని, బడ్జెట్‌లో అంచనా వేసిన దానిలో రూ.2,26,720 కోట్లకు గాను కేవలం 3.37 శాతం మాత్రమే వసూలు అయిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి ప్రతీ రోజు అప్పు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవ త్సరంలో ఇప్పటికే వార్షిక లక్ష్యం 37.5 శాతం మేరకు రూ. 20,266 కోట్లు అప్పుగా తీసుకుందని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్, కొత్తగా ఏ రోడ్లు వేయకుండా, ఒక్క ప్రాజెక్టు కూడా ప్రారంభించకుండా, విద్యార్థులకు కనీసం మంచి భోజనమైనా పెట్టకుండా తెచ్చిన రూ.20,266కోట్ల నిధులను ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఆటో పైలట్‌లో ఉందని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు ఈ పరిస్థితిపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళిక ఉందో? ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఏదున్నా కూసోని మాట్లాడుకోవాలె

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దిల్ రాజుకు మంత్రి సూచించారు. సినీ కార్మికుల వేతనాలు పెంచాలని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ షూటింగ్‌లను నిలివేస్తున్నట్లు- నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. పని చేస్తూనే తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలి కానీ, షూటింగ్‌లను నిలిపివేయడం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు, నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్ ఉన్నారు. పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్ఎల్‌బిసి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఇది కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఈ టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు.

## అలిగిన హైడ్రా మార్షల్స్

మొదటిపేజీ తరువాయి..

తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా మార్షల్స్ ఆందోళనపై ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. హైడ్రా మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిదని కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని తెలిపారు. హైడ్రాలో పనిచేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్న కన్ఫ్యూజన్‌తో మార్షల్స్ ఆందోళన చెందారని వివరించారు. అందరికి అర్థం అయ్యేలా వివరించామని పేర్కొన్నారు. వాళ్ళు కూడా సంతోష పడ్డారని చెప్పారు.

## బీసీ బిల్లు ఢిల్లీలో పెండింగ్!

మొదటిపేజీ తరువాయి..

లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. తమ మేనిఫెస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## లక్షణంగా చదువుకోండి!

మొదటిపేజీ తరువాయి..

అంటే ఉద్యో గం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అని భట్టి అన్నారు. మానవ వన రులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారనిరాష్ట్ర ప్రభు త్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ-సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచనగా పేర్కొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు


## ఏక్ మామిడి గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో

### శ్రావణమాసం మూడవ సోమవారం అన్నదాన కార్యక్రమం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం గ్రామంలోని వెలసిన స్వామివారి ఆశీస్సులతో శ్రావణమాసం మూడో సోమవారం శుభ దినం సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో శ్రీ వీరభద్ర స్వామి వారి రుద్రాభిషేకం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వీరభద్ర స్వామి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శ్రీ వీరభద్ర స్వామి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని ఆయన ఆశీస్సులు గ్రామం పైన ఎల్లప్పుడూ ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చంద్రకళ వారి కుటుంబ సభ్యులు. ఇంచార్జ్ పత్తి రాజు. గాండ్ల శివకుమార్. గాండ్ల గురు ప్రసాద్. గాండ్ల సిద్ధప్ప. గాండ్ల వీరన్న. గాండ్ల బుచ్చప్ప. గాండ్ల వీరేశం. జొన్నల సుధాకర్. బొంతపల్లి రాము. ఎం వీరన్న. ముచ్చర్ల రామ్ రెడ్డి. చర్ల కోల సాయి రెడ్డి. ముచ్చర్ల శ్రీకాంత్ రెడ్డి. పత్తి బాబురావు. పత్తి మల్లేశం. అదేవిధంగా వీరశైవసరం సభ్యులు ఏక్ మామిడి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ పురస్కారాన్ని అందుకున్న నర్మదా నరేందర్

### దంపతులను సన్మానించిన చేనేత సంఘం నాయకులు

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు11**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆగస్టు 7న, న్యూఢిల్లీలో 8 కోట్ల చేనేత వస్త్రాల తయారీతోపాటు, 300 మంది నేత కార్మికులకు ఉపాధి కల్పిస్తూ చేనేత వస్త్రాల మార్కెటింగ్లో జాతీయస్థాయి పురస్కారాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న పుట్టపాక కు చెందిన చేనేత వ్యాపారస్తులు గజం నర్మదా నరేందర్ లను సోమవారం హైదరాబాదులోని శంషాబాద్ విమానాశ్రయంలో పద్మశాలి సంఘం నాయకులు వారికి స్వాగతం పలుకుతూ శాలువాలు కప్పి,పూల బొకేలతో పాటు మెమొంటోఅందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో చింత వెంకటేష్, చింత సాయి దీప్, జల్లా అంజయ్య, పున్న శీను, కొలను వెంకటేశం, కుకుడాల నరసింహ తదితరులు ఉన్నారు.




## నాడు ఓట్ల కోసం నేడు సమస్యల కోసం

### ప్రజా సమస్యల పరిష్కరించడమే జనసేన ధ్యేయం

**వి మాడుగుల నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా జనసేన పార్టీ పనిచేస్తుందని జనసేన పార్టీ మాడుగుల మండల నేత రోబ్బ మహేష్ అన్నారు. పగ్గాలు చేపట్టాలంటే ఓట్లు కావాలని, ఓట్ల కోసం నాడు ఇంటింటికీ తిరిగాము, ప్రజలు తమను నమ్మి ఓట్లు వేసి గెలిపించారని అదేవిధంగా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జనసేన అధిపతి కంకణం కట్టుకున్నారన్నారు. తమ అధిపతి లక్ష్యాన్ని నెరవేర్చేందుకు తాము గ్రామాల్లో సమస్యలను తెలుసుకోవడం వాటిని పరిష్కరించే దిశలో తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగానే మాడుగుల పంచాయతీలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు,వార్డులో కొందరు వీధి లైట్ సమస్య, కొందరు డ్రైనేజి సమస్య, ఇంకొందరు విద్యుత్ స్తంభాలు కావాలని చెప్పారన్నారు.

ప్రతి సమస్య రాసుకోవడం జరిగిందని, కొన్ని సమస్యలకు సంబందిన అధికారులతో ఫోన్లో మాట్లాడీ సమస్య వివరించి, సమస్య పరిష్కరించాలని అధికారులని కోరడం జరిగిందన్నారు. పదవుల కోసం ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు వాడికి పదవులు చేపట్టి ప్రజలను మరిచిపోయే వ్యక్తిత్వం తమ పార్టీకి లేదన్నారు. తమను ఆదరించిన ప్రజల సమస్యలను గుర్తించి వారికి ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించేందుకు జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. పలు వీధులలో తాగునీరు, కాలువలు, విద్యుత్ సమస్యలు,ఆయా ప్రాంతాల నివాసితులు వారి దృష్టికి తీసుకురావడంతో, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో అక్కడే ఫోనులో ద్వారా సమస్య తీరే విధంగా సంప్రదింపులు జరిపారు. హై స్కూల్ కాలనీ లో విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని లోవోల్టేజ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు నివాసితులు వారి దృష్టి తీసుకురాగా అక్కడి నుండే విద్యుత్ అధికారులతో సమస్యను విన్నవించగా, త్వరలో తగిన చర్యలు చేపడతామని సంబంధిత అధికారులు చెప్పారు. ఇదేవిధంగా రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, పెన్షన్లు, తదితరమైన వాటిపై పలు ఫిర్యాదులు వచ్చాయి. వాటన్నిటిని తన వెంట తీసుకు వచ్చిన ఒక పుస్తకం పై రాసుకుంటూ వారికి జవాబుదారీగా తామే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు చిన్ని ,కుమార్, నాగరాజు ,వేమన గోవిందు, శ్రీను ,పంచాయతీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# మూసీ పునరుజ్జీవనం!

## పేదలకొక న్యాయం? పెద్దలకొక న్యాయమా?

- గత కొన్నిదశాబ్దాలుగా వినిపిస్తున్న ఊత పదం మూసీ పునరుజ్జీవనం?
- మూసీ పునరుజ్జీవనంపై పట్టువదలని రేవంత్ సర్కార్?
- పేద,మధ్యతరగతి ప్రజలఇళ్లను కూల్చేసిన ప్రభుత్వం?
- బడా సంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు?
- మూసీ పునరుజ్జీవనం చేయాల్సిందే పట్టువదలని రేవంత్ సర్కార్?

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చేసిన ప్రభుత్వం మూసీ పునరుజ్జీవనం పేరుతో నది వెంట ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చేసిన ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా మూసీ వెంబడి పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టిన బడా సంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

**గత కొన్నిదశాబ్దాలుగా వినిపిస్తున్న ఊత పదం మూసీ పునరుజ్జీవనం?**

కొన్ని దశాబ్దాలుగా వినిపిస్తున్న పదం మూసీ పునరుజ్జీవనం! ఈ పదం విన్నప్పుడల్లా మూసీను కబ్జా చేసిన ఘనాపాఠీలు ఎంత కంగారు పడతారో? తెలియదు కానీ

ఈ మహా నగరంలో నిలువ నీడలేని వాళ్లు మూసీ కంపును భరిస్తూ దాని సమీపంలోనే ఓ చిన్న గుడిశ మహా అయితే ఓ రేకుల షెడ్డులాంటిది కట్టుకుని అదే తమ ఇంద్రభవనంగా జీవించే వారి గుండెల్లో మాత్రం రైళ్లు పరిగెడుతాయి. ఉన్న గూడు ఎక్కడ ప్రభుత్వ అభివృద్ధి వరదలో ఎక్కడ కొట్టుకుపోతుందోనని గుండెలవిసిపోతాయి. ఇప్పుడు కూడా ఇదే జరుగుతున్నది. మూసీ పునరుజ్జీవనం పేరుతో నది వెంట ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చేసిన ప్రభుత్వం. నిబంధనలకు విరుద్ధంగా మూసీ వెంబడి పెద్ద పెద్ద నిర్మాణాలు చేపట్టిన బడా సంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా కనీస స్పందన ఉండటం లేదని పర్యావరణ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలాలు, డ్రైనేజీలు, కాలువలు పూడ్చి నిర్మాణాలు చేపట్టడం వల్లే హైదరాబాద్లో వర్షాకాలంలో తరచూ వరద సమస్య ఏర్పడిందని అధికారులు చెబుతూ ఉంటారు. చిన్నచిన్న నాలాలు, డ్రైనేజీలు, చెరువుల పక్కన ఉన్న నిర్మాణాలను యథేచ్ఛగా కూల్చేస్తుంటారు. అయితే అందులో చూపిన శ్రద్ధ పెద్దపెద్ద కంపెనీల భారీ నిర్మాణాల విషయంలో ఎందుకు లేదని పర్యావరణ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

**మూసీ పునరుజ్జీవనం చేయాల్సిందే పట్టువదలని రేవంత్ సర్కార్?**

మూసీ నదిని పునరుజ్జీవనం చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టుదలతో ఉన్నది. సంబంధించి డీపీఆర్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంలో చిన్న వర్షం పడితే వరద పోటెత్తి వాహనదారులు ఇబ్బంది పడుతుంటారు. గంటల తరబడి రోడ్లపై వెయిట్ చేయాల్సి వస్తోంది. లోతట్టు ప్రాంతాలన్నీ నీటిలో మునిగిపోతున్నాయి. వారం వ్యవధిలోనే మూడు నాలుగు సార్లు నగరం అల్లకల్లోలమైంది. వర్షం నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడమే ఇందుకు కారణమని గుర్తించిన అధికారులు నాలాలు, డ్రైనేజీలు, కాలువలు, చెరువుల వద్ద అక్రమంగా నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఇక మూసీ వెంట కూడా గతంలో కొన్ని ఇళ్లు కూల్చివేశారు. మరికొన్ని ఇళ్ల కూల్చివేతకు సంబంధించి మార్కింగ్ చేశారు. మూసీ వెంట ఇళ్ల కూల్చివేతపై రాజకీయ రగడ నెలకొంది. ప్రత్యామ్నాయాలు చూపకుండా హడావుడి చేస్తున్న ప్రభుత్వ తీరును విపక్షాలు తప్పుబట్టాయి. మూసీ పునరుజ్జీవనానికి అన్ని పార్టీలు మద్దతుగా మాట్లాడుతున్నాయి. కానీ, ఇక్కడ ఇళ్లు నిర్మించుకున్న వారికి ఎలాంటి ప్రత్యామ్నాయాలు చూపిస్తారనే విషయమై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాయి. మరోవైపు మూసీ పునరుజ్జీవనం కోసం ప్రభుత్వం డీపీఆర్లను సిద్ధం చేయాలని ఓ కన్సల్టెన్సీని కోరింది. ఇంకా నాలుగైదు





డీపీఆర్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం సూచించింది. వీటి ఆధారంగా మూసీ పునరుజ్జీవనం పనులు చేపట్టనున్నారు.

**పేదలకు ఒక న్యాయం? పెద్దలకు ఓ న్యాయమా?**

మూసీ పునరుజ్జీవనం కోసం ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో మార్కింగ్ చేశారు. చాదర్ఘాట్ వద్ద ఉన్న ఇళ్లను కొన్ని కూల్చివేశారు. మూసీ పునరుజ్జీవనాన్ని రెండు విడతలుగా చేయాలని ప్రభుత్వం ప్లాన్ చేసింది. తొలి విడతలో నార్సింగి నుంచి బాపు ఘాట్ వరకు, ఫేజ్ 2లో నాగోల్ నుంచి బాచారం వరకు పనులు చేపట్టాలని భావిస్తున్నారు. అయితే మంచిరేవుల రెవిన్యూ పరిధిలో మూసీ వెంట ఓ బడా నిర్మాణ సంస్థ 38 అంతస్థులతో ఒక టవర్ నిర్మిస్తోంది. ఇలాంటివి తొమ్మిది టవర్లు నిర్మిస్తున్నారు. ఈ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతోందని పర్యావరణ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. దీనిపై పర్యావరణ కార్యకర్త లుబ్నా సర్వత్ ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేశారు. మూసీ బఫర్ జోన్లో అక్రమంగా ఈ నిర్మాణాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. 2024 డిసెంబర్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు కూడా ఫిర్యాదు చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ దిగువన ఈ నిర్మాణాలు చేపట్టారు. నిబంధనలు ఎలా ఉల్లంఘించారో ఆమె ఆ ఫిర్యాదులో ఫోటోలను కూడా జతపర్చారు. కానీ, ఇంతవరకు ఈ నిర్మాణ పనులు ఆగలేదు. ఇలా మూసీ వెంట బడా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పర్యావరణ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

**రద్దయినా మళ్లీ అనుమతి ఎలా?తెచ్చుకున్నారనే ప్రచారం,**

గతంలో ఈ సంస్థకు నిర్మాణ అనుమతి లభించింది. అయితే ఆ తర్వాత ఈ అనుమతిని రద్దు చేస్తే తిరిగి అనుమతి తెచ్చుకున్నారనే ప్రచారం సాగుతోంది. బ్యాంకు లోన్లు తీసుకొని ఇళ్లు నిర్మించుకున్నామని ఇప్పుడు వాటిని కూల్చి తమకు వేరే ప్రాంతంలో ఇళ్లు ఇస్తామని, లేదా స్థలం ఇస్తామని అంటే ఎలా? అని అప్పట్లో మూసీ పరివాహ ప్రాంతంలో కొందరు బాధితులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తాము నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లు నిర్మిస్తే నిర్మాణానికి ఎలా అనుమతి ఇచ్చారని, బ్యాంకులు ఎలా అప్పులు ఇచ్చాయని నిలదీశారు. అప్పట్లో నాగార్జున ఎన్ కన్వెన్షన్ కు సంబంధించి ఆక్రమణలను కూల్చివేసిన సమయంలో హైడ్రాను ప్రతి ఒక్కరూ అభినందించారు. అయితే ఆక్రమరణల పేరుతో చిరు వ్యాపారులు, పేదల ఇళ్ల కూల్చివేసిన సమయంలో హైడ్రా తీరుపై విమర్శలు వచ్చాయి. ఓ నిర్ణయం తీసుకున్న సమయంలో పేదలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరికీ దీన్ని వర్తింపజేయాలని పర్యావరణ కార్యకర్తలు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

### - రోడ్డు శంకుస్థాపన మండల ప్రధాన కార్యదర్శి జగత్రాయ్

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం,రంగబయలు పంచాయతీ,చంపాపుట్ గ్రామము బి.టి రోడ్డు నుండి జర్రెలపోదోర్ వరకు బి.టి రోడ్డు కూటమి ప్రభుత్వంలో 2.68 లక్షలతో రోడ్డు నిర్మాణానికి స్థానిక సర్పంచ్ వంతాల ధన్య మరియు ఎంపీటీసీ సిర్గం భాగ్యవతి మరియు టీడీపీ పార్టీ పంచాయతీ అధ్యక్షులు ఎం బీమన్న ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొంతెరి జాగత్రాయ్ కూటమి నాయకులు కలిసి తారురోడ్డుకు శంకుస్థాపన చేసారు, ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కొంతెరి జాగత్రాయ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 యేలు గడిచిన జర్రెలపోదోర్ గ్రామానికి రోడ్డు మంజూరు కాలేదని గానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు గిరిజన ప్రాంతంలో సమస్యలను తెలుసుకొని 2.68 లక్షల రూపాయలుతో రోడ్డు మంజూరు చేయడం జరిగింది.గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కనీసం ప్రజల సమస్యలు పరిష్కరించలేదని రోడ్డు లేక విద్యా వైద్యం అత్యవసర సమయంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారాని కానీ టీడీపీ కూటమి ప్రభుత్వంలో ప్రజల కష్టాలను తెలుసుకుని ప్రజా ప్రభుత్వం రోడ్డును మంజూరు చేసినందుకు కూటమి ప్రభుత్వనికి ప్రజలు రంగబయలు పంచాయతీ ప్రజలు ధన్యవాదములు తెలియపారని,గత ప్రభుత్వం ప్రజల కష్టాలను ఎన్నడూ తెలుసుకున్న దాఖలాలు లేవని కూటమి ప్రభుత్వంలో రోడ్డు లేని గ్రామాలు ఉండకూడదన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్ అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వి ధనియా,ఎంపీటీసీ సిర్గం భాగ్యవతి, టీడీపీ పార్టీ పంచాయతీ అధ్యక్షులు ఎం భీమన్న,జి దేవా, వి కళ్యాణ్, వి చందు, పి సుబ్బారావు,వి చంద్రు,వి రామచందరావు, ఎం శర్మ, వి లీవు లు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్ గా బాబూజీ రావు

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



ముంచింగి పుట్టు పిఎసిఎస్ అధ్యక్షునిగా సాలాపు బాబుజిరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించినతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి, నమస్కారాలు ధన్యవాదాలు అరకు నియోజకవర్గం ఇన్చార్జి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సీవెరీ దొన్ను దొర కి,రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్. కిడారీ.శ్రావణ్ కుమార్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నిరుపేద కుటుంబంలో వచ్చిన తనకు ఈ పదవి అప్పగించడంతోతెలుదేశం పార్టీకి క్రమశిక్షణతో అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తున్నందుకు పదవిని నియామకం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయ పరపతి సహకార సంస్థలో ఉన్న రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలు అందిస్తూ మండల టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ ఆధ్వర్యంలో పార్టీనీ బలోపేతం చేయుటకు కృషి చేస్తానని తెలిపారు.

నీలగిరివార్త
సంపాదకీయం

# ఎన్నికల సంస్కరణలే శరణ్యం !

దేశంలో ఎన్నికల సంస్కరణలకు ఇదే సమయం. దీనిపై ప్రస్తుత సమావేశాల్లో దీనిపై చర్చ జరగాలి. అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలి. ఒక్క దొంగ ఓట్ల గురించే చర్చ కాదు..అనేక విషయాలపై చర్చ జరగాలి. ఏకపక్షంగా కొందరే దేశాన్ని పాలించే దౌర్భాగ్య వ్యవస్థ నుంచి భారత్ బయటపడాలి. ఇందుకోసం అవసరమైన చర్చ జరగాలి. సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా కొందరే పార్లమెంట్‌కు వరుసగా ఎన్నికయ్యే దుర్విధానం పోవాలి. అలాగే ఒక్కరు రెండుసార్ల కటే ఎక్కువగా పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నిక కాకుండా కఠిన నిబంధనలు విధించాలి. ప్రధాని, మంత్రులుగా రెండు పర్యాయాలకంటే ఎక్కువ ఉండకుండా నిబంధనలు విధించుకోవాలి. శాసనమండళ్లతో పెద్దగా లాభం లేదు. దీనిపై చర్చ జరగాలి. వీటిని రద్దు చేసుకోవడం మంచిది. రాజకీయ వ్యవస్థల కారణంగా ప్రజలు పన్నులతో కడుతున్న డబ్బులు దుబారా అవుతున్నాయి. రాజకీయ నేతల విలాసాలకు డబ్బులు వృధా చేస్తున్నారు. అలాగే ఎంపిలు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు, పెన్షన్లు తొలగించాలి. ఒక్కొక్కరు రెండు పెన్షన్లు పొందడాన్ని తక్షణమే రద్దు చేయాలి. ఎంపిటిసిలు, జడ్పిటిసిల వ్యవస్థను రద్దు చేయాలి. వీటితో పాటు గవర్నర్ వ్యవస్థను కూడా రద్దు చేయాలి. ఇకపోతే ప్రతస్తు బీహార్ ఓట్ల సవసరణపై విపక్షాలు రచ్చ చేస్తున్నాయి. దీంతో సభాసమయం వృధా అవుతోంది. వీటికి చిత్తశుద్ది ఉంటే ఈ అంశంపై ఏదో ఒక రూపంలో చర్చకు అవకాశం ఉంది. అలా కాకుండా సభలో లొల్లి చేసి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. ఇకపోతే ఓట్ల నమోదు అన్నది శాస్త్రీతయంగా ఉండాలి. ఆధార్ తరహాలో పర్మినెంట్ కార్డు నంబర్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. ఆధార తరహాలో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉండాలి. అడ్రస్ మార్చాలనుకున్నా సులువుగా ఆన్‌లైన్‌లో చేసుకునేలా ఉండాలి. ఓటర్లు ఎక్కడికైనా మార్పు చేసుకునే వీలుండాలి. అలాగే చనిపోయిన వారి వివరాలు గ్రామస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసి, తొలంగించే వెసలు బాటు కలిగి ఉండాలి. లేదా ఇసికి సమాచారం ఇవ్వగలగాలి. నిజానికి ఇవన్నీ ప్రధాన సమస్యలు ఉండగా కేవలం బీహార్‌లో ఓటర్ల నవీకరణపైనే కేవలం ఆందోళన చెందడం సరికాదు. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభల్లో గత పక్షం రోజులగా బీహార్ ఓటర్ల నమోదుపై ఆందోళన కారణంగా పార్లమెంట్ ఉభయ సభలు పెద్దగా కార్యకలాపాలు సాగించలేక పోతున్నాయి. దేశంలోని 4,130కుపైగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో కర్నాటకలోని ఒక్క మహదేవపుర అసెంబ్లీ స్థానంలో చోటు చేసుకున్న ఓటర్ల జాబితా అక్రమాలను చూసిన తర్వాత..మన ఓటరు జాబితాలు తప్పుల తడకలా? లేక దొంగ ఓటర్ల పనా అన్న అనుమానాలు వచ్చి నప్పుడు పారదర్శకంగా పరిశీలించుకునే అవకాశం ఇవ్వాలి. నిజంగానే దొంగ ఓట్లు, దొంగఓట్లు వేయడం వంటివన్నీ అరికట్టాలి. ఇదంతా పటిష్ట వ్యవస్థతో మాత్రమే సాధ్యం. అవన్నీ దొంగ ఓట్లే అని ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలపై విచారణ జరపడంలో సందేహం ఉండాల్సిన పనిలేదు. ప్రభుత్వంతో పాటు ఎన్నికల వ్యవస్థను పర్యవేక్షిస్తున్న రాజ్యాంగబద్ధసంస్థ ఎన్నికల సంఘం కూడా ఇలాంటి వాటికిఒ జవాబుదారీగా ఉండాలి. అయితే ఇప్పుడున్న వ్యవస్థలో దొంగోట్ల నమోదు, దంగ ఓట్లు వేయించు కోవడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. అలాకాకుండా దొంగ పేర్లు, దొంగ ఓట్లు నమోదు చేయడం వంటివన్నీ చూస్తున్నాం. పోలింగ్ బూతుల ఆక్రమణ, రిగ్గింగ్ వంటి దుర్మార్గాలను చూస్తున్నాం. ఇవన్నీ పోవాలంటే సమగ్ర చట్టాలు రావాలి. అందుకే సమగ్ర ఎన్నికల వ్యవస్థ లేకుండా ఇప్పుడున్న రీతిలో ముందుకు సాగలేం. దొంగ ఓట్లను నమోదు చేయించడం, వేయించడం అన్నది రాజకీయ పార్టీలు అవలంబిస్తూ వస్తున్న దుర్మార్గపు చర్యలగానే చూడాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్నరాజకీయ పార్టీలు ప్రజలు వెర్రిబాగులను చేసి అధికారం చెలాయిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో ఉన్న సర్వ స్వతంత్రత కలిగిన సంస్థగా ఎంత బలమైనదో టీఎన్ శేషన్ వంటి అధికారులు నిరూపించారు. 1951 మొదటి ఎన్నికల నుంచి ఇప్పటివరకూ ఎన్నో సంస్కరణలు జరిగాయి. 1989లో ఓటు హక్కును 18 ఏండ్లు నిండినవారికి ఇవ్వడం మొదలు 1990లో ఓటరు గుర్తింపు కార్డుల పరిచయం, 2009లో ఈవీఎం మిషన్ల ప్రవేశం, 2019లో వీవీ స్లిప్పులు వంటివి జరిగాయి. చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్షనేత, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో కూడిన కమిటీ ఎన్నుకునేది. కానీ, మోదీ ప్రభుత్వం 2023లో సీజేఐ స్థానంలో కేబినెట్ మంత్రిని తీసుకొచ్చింది. అయితే ఇవన్నీ పోయి పార్దర్శక విధానాం రావాలంటే మన వ్యవస్థలో ఉన్న లోపాలను సంస్కరించాలి. ఇప్పుడు దొంగ ఓట్ల ఆరోపణలు చేస్తున్నవారే ఎన్నికల సంస్కరణ గురించి మాట్లాడడం లేదు. నకిలీ చిరునామాలతో, ఫొటోలతో, ఆధార్‌తో ఓటుహక్కును ఎలా పొందగలుగుతున్నారన్నదే ప్రశ్న. దీనికి రాజకీయ పార్టీలే సమాధానం చెప్పాలి. ఇలా ఓటర్ల జాబితాలన్నీ తప్పులతడకలుగా మారితే, ప్రజాతీర్పులకు ఉన్న విలువేమిటి అనే నైతిక ప్రశ్న ఉదయిస్తోంది. జవాబుదారీగా ఉండాల్సింది మన ఎన్నికల సంఘమే కాబట్టి, వారు స్వతంత్రంగా పనిచేసేలా చట్టాలను పక్కాగా రూపొందించాలి.

# ప్రకాశంజిల్లా " గ్రీవెన్స్ సెల్ " సాక్షిగా దళితునికి దక్కని న్యాయం..?

పేదోడికి రెండు సెంట్లు స్థలం ఇవ్వాలంటే సవాలక్ష సమస్యలు..?

అదే స్థలంలో అగ్రవర్ణాల కుటుంబంలో పలు పేర్లతో యదేచ్ఛగా ఆక్రమణ నిర్మాణాలు..?

ప్రత్యేక కలెక్టర్కు సైతం తప్పుడు వివరణలు ఇస్తున్న రెవిన్యూ సిబ్బంది ఒకరు..?

ఓ దళిత రెవిన్యూ అధికారి చేతిలో విలవిలలాడుతున్న దళిత కుటుంబం..?

ఆత్మహత్య శరణం అంటున్న స్థితిలో అండగా రంగంలోకి " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా "..?

కురిచేడు రెవిన్యూ రికార్డుల లీలల పై అతి త్వరలో ఎస్సీ కమిషన్ ముందుకు..?

దళితుడు ఇచ్చిన ఫిర్యాదు పై కేవలం ఎఫ్ఐఆర్.. ఆపై ఆచరణ శూన్యం..?

**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ :**

**నీలగిరి వార్త**

ప్రకాశంజిల్లా కురిచేడు మండలం కేంద్రంలో గల సర్వేనెంబర్ 246/2%జా%లో 1.53 సెంట్లు గ్రామ రెవిన్యూ ఎఫ్ ఎల్ ఆర్ దాఖలలో పక్కాగా ప్రభుత్వ భూమి నమోదు కాబడింది. ఈ యొక్క సర్వే నంబర్ లోనే గడిచిన కొన్నేళ్లుగా రెండు సెంట్లు ప్రభుత్వ స్థలంలో కంభంపాటి మరియబాబు తన కుటుంబ సభ్యులతో చిన్నరేకుల షెడ్డు వేసుకొని, బ్రతుకుతెరువుకు ఇంటి ప్రాంగణంలో ముందు వైపు సంధ్య వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసుకొని తద్వారా వచ్చే ఆదాయంతో తన కుటుంబ పోషణను కొనసాగిస్తున్నాడు. అప్పటికే మరియ బాబు వాటర్ సర్వీసింగ్ నడుపుకుంటున్న అందుకు గడిచిన అయిదారేళ్లుగా గ్రామపంచాయితీకి పన్నులు కూడా చెల్లిస్తూ ఉండడం జరుగుతుంది. విద్యుత్తు కలెక్షన్ వాడుకుంటూ క్రమం తప్పకుండా ప్రతి నెల విద్యుత్ బకాయిలు చెల్లిస్తూనే ఉన్నాడు. ఆనాటి నుండి నేటి వరకు తాను నివసిస్తున్న ప్రభుత్వ భూమి పై తనకు శాశ్వతంగా నివసించే హక్కుగా డీ.కే పట్టా ఇవ్వాలంటూ సంబంధిత అధికారులకు ఎన్నో అర్జీలను దరఖాస్తుల రూపంలో ఇచ్చి ఉండడం జరిగింది. సరిగ్గా అదే సమయంలో ఎన్డీఏ కూటమి సర్కార్ ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి రావడంతో ఒక్కసారిగా కొందరు అగ్రవర్ణాలకు అప్పనంగా అవకాశం దొరికింది. వెంటనే సంబంధిత కొందరు రెవిన్యూ అధికారులతో చేతులు కలిపి రాత్రికి రాత్రి డోజర్లతో, ప్రొక్లైన్లతో బరితెగించి దళిత బిడ్డ అయిన మరియ బాబు కుటుంబ సభ్యుల్ని బయటకు ఈడ్చి, వారి కళ్ళముందే యంత్రాల సహాయంతో దళితుని ఇంటిని, జీవనోపాధి సామాగ్రిని ధ్వంసం చేస్తుంటే దళిత బిడ్డ భయంతో స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి సదరు అగ్రవర్ణాలలో కొందరు వ్యక్తులు అడ్డగోలు బరితెగింపు దౌర్జన్యం పై క్లుప్తంగా వివరిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసి తిరిగి వచ్చి చూసేటప్పటికి దళితుని ఉనికి ఆనవాళ్లంతా నేలమట్టమైపోయింది. ఆ క్షణం నుండి తెల్లవారే అంతవరకు ఈ యొక్క దళిత కుటుంబం రోదనతో కురిచేడు గ్రామాన్ని ఉలిక్కిపడేలా చేసింది. దళితుడైన మరియబాబు తన కుటుంబ సభ్యులతో తనకు రాత్రి జరిగిన దౌర్జన్య ఆక్రమణల పై ప్లకార్డులతో శాంతి యుతంగా కురిచేడు రెవిన్యూ కార్యాలయం ఆవరణలో ప్రదర్శనతో ఫిర్యాదు చేసినప్పటికీ రెవిన్యూ నుండి చర్యలు శూన్యం. దీంతో ఈ యొక్క నిస్సహాయ దళిత కుటుంబానికి అండగా " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా " వ్యవస్థాపకులు " పులిగుజ్జు సురేష్ " పిలుపుమేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి విజయ్ కుమార్ " సంఘటనా స్థలానికి చేరుకొని తన బృందంతో వాస్తవ కోణాన్ని పరిశీలించి తక్షణమే దళిత బాధిత కుటుంబంతో సహా పోలీస్ స్టేషన్కు వెళ్లి సంబంధిత పోలీస్ శాఖ అధికారులతో



సంప్రదింపులు చేసి తక్షణమే ఘటనకు కారకులైన అగ్రవర్ణాల వ్యక్తుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించడం జరిగింది. అనంతరం స్థానిక తహశీల్దార్ కు మరియు రెవిన్యూ సిబ్బందికి మరోసారి రిటర్న్ గా దళితుడైన మరియబాబుకు డీకే పట్టా మంజూరు చేయాలంటూ కోరారు. ఇక్కడి నుండే రెవిన్యూలో కొందరు అవినీతి అధికారులుకు అగ్రవర్ణాల చేతివాట ప్రదర్శనతో హుటాహుటిగా అలుపెరగని పోరాట ప్రదర్శన ప్రారంభమైంది.
మొదటగా దళిత కుటుంబానికి డీకే పట్టా ఇవ్వడానికి కుదరదు అని తెగేసి చెప్పిన రెవెన్యూ అధికారులు కొందరు..నేరుగా అదే స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మరుసటి రోజు కొందరు అగ్రవర్ణాలు వారు రెవిన్యూ అండదండలతో ప్రభుత్వం హెచ్చరిక బోర్డులను తొలగించి, నేరుగా శాశ్వత నిర్మాణాన్ని శరవేగంగా చేపట్టడం మొదలుపెట్టారు. బాధిత దళిత బిడ్డ ఇక్కడ న్యాయం అంటూ లబోదిబోమంటూ ఇటు రెవెన్యూ, అటు పోలీస్ శాఖ అధికారుల వద్దకు కాళ్లకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నప్పటికీ అక్రమార్కుల పై చర్యలు శూన్యం..పైగా సర్వేనెంబర్ 246/2%జా% లో 1.53 సెంట్లు పక్కాగా ప్రభుత్వ భూమిగా రికార్డ్స్ లో ఉన్నప్పటికీ ఒకే అగ్రవర్ణ కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యుల పేర్ల పై ఒక్కొక్కరికి మూడు, నాలుగు,ఐదు,ఏడు సెంట్లలో వారందరికీ పోరం నుండి వారసత్వంగా వచ్చిన పట్టాలు ఉన్నాయంటూ ఒకరంటే,ఈ యొక్క పట్టాలను చూసే మరొకరు నేను కొన్నాను..ఇతను దళితుడైన మరియబాబుకు అద్దెకు ఇచ్చినట్లుగా కట్టు కథ అల్లి..కాలం వెళ్ళబుచుతూ..యదేచ్ఛగా ఆక్రమించుకోవడం,ఆపై అక్రమ నిర్మాణాలను చేపట్టడం గడిచిన ఆరు నెలలుగా జరుగుతూనే వస్తుంది. దళితునికి తాను నివసిస్తున్న రెండు సెంట్లు భూమికి డీకే పట్టా ఇచ్చేందుకు సస్యమేర కుదరదంటూ లక్ష్యసాకులు చూపిన రెవిన్యూ యంత్రాంగం..?..ఇదే స్థలాన్ని నకిలీ పట్టాలు పుట్టించి,రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఎందుకు పెట్టినట్టు..? కాసులు కుమ్మరిస్తే..సామాన్యునికి ఒక న్యాయం..? అసమాన్యునికి మరొక న్యాయమా..? అంటూ సోమవారం నాడు ఒంగోలు పట్టణంలో నిర్వహించిన జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ లో " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా " రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి విజయ్ కుమార్ " స్వయంగా దళిత బిడ్డ మరియబాబును తీసుకెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ స్పెషల్ కలెక్టర్ వాస్తవ కోణంలో పరిశీలనకై కురిచేడు తాసిల్దార్ కు నేరుగా చరవానిలో వివరణ కోరగా, స్పెషల్ కలెక్టర్ ను సైతం తప్పు దోవలో అసంపూర్ణంగా అర్థరహితమైన సమాచారం ఇవ్వడంతో,గ్రహించిన స్పెషల్ కలెక్టర్ కనిగిరి ఆర్డీవోకు వెళ్లి కలవండి అంటూ బాధిత కుటుంబానికి తెలపడం జరిగింది. ఆఖరికి రేపు ఆర్డీవో వద్దకు కురిచేడు గ్రామ రెవిన్యూ లీలల పై విచారణలో బట్టబయలు అయ్యే అవకాశం ఉందని " రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి విజయ్ కుమార్ " ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నర్సరీ పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ట్రైనీ కలెక్టర్ కే సాహిత్ మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా కించాయి పుట్టులో ఏర్పాటు చేసిన నర్సరీలను సోమవారం పరిశీలించారు. అనంతరం కిలగాడలో ఎన్ టి ఎస్ హెచ్ ద్వారా అభివృద్ధి చేస్తున్న 20 హెక్టార్ల పాంటేషన్ ను సందర్శించి అభినందించారు . ఇదే కాకుండా ఆర్ ఓ ఎఫ్ ఆర్ లో ప్రజల కోసం ట్రైబల్ కేబులు మంజూరుకు అటవీ శాఖ క్రీయశీలకంగా వ్యవహరించినందుకు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ మురళీకృష్ణ, ఎఫ్ ఎస్ ఓ నారాయణ పడాల్, ఎఫ్బి ఓ శ్రీను, ఏ బి ఓ రామారావు పాల్గొన్నారు.




# సమస్యలకు నిర్ణీత గడువు లోపే పరిష్కారం చూపాలి

## కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

మీకోసం వేదికలో అర్జీదారుల సమస్యలను నిర్ణీత గడువులోపే సంతృప్తికరంగా పరిష్కరించాలన్నదే తమ లక్ష్యమని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ %–% మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ రోజు పిజిఆర్ఎస్ ద్వారా మొత్తం 26 అర్జీలు అందాయని భూము రి సర్వే, రోడ్డు వెయ్యాలని రైతు భరోసా కొరకు పలు సమస్యల వినతులు వచ్చాయని తెలిపారు. వారానికి రెండు రోజులు సంబంధిత శాఖల జిల్లా, డివిజన్ అధికారులతో సమావేశాలు నిర్వహించి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి అర్జీని పూర్తిగా పరిశీలించి, దరఖాస్తుదారులు సంతృప్తి చెందే విధంగా చర్యలు చేపడతామన్నారు. అర్జీల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావులేకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డివిజన్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామానికి చెందిన కోమటి శివకుమార్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన రూ. 2,00,000/- రూ ల చెక్కును లబ్ధిదారునికి అందజేసిన కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో ఈ దిసభ్య కమిటీ సభ్యులు కంఠమనణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ సీనియర్ తెలుగుదేశం నాయకులు పొట్రు సిద్దు కూటమి నాయకులు పాల్గొన్నారు.




# పైడిమెట్ల ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయండి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి పంట పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతిని కలిసి వినత పత్రం అందజేసిన పైడిమెట్ట ఎత్తిపోతల పథకం వైస్ చైర్మన్ గన్నిసత్తిబాబు కమిటీ సభ్యులు మండ గోవిందరాజులు

తాళ్లపూడి మండలం తాడిపూడి లో ఉన్న పైడిమెట్టఎత్తిపోతల పథకం లో గత నెల 27వ తారీకు రాత్రి ట్రాన్స్ఫారం కాలిపోయింది. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 5 వేల ఎకరాలకు నీరు అందుతుంది ట్రాన్స్ఫారం కాలిపోవడం వల్ల పంట పొలాలకు నీరు అందించలేకపోతున్నారు కాలువద్వారా నీరు రాక సాగు చేస్తున్న పంటలు నీరు అందక ఎండిపోతున్నాయి దీని ద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని పంటలకు నీరు అందించాలని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం పైడిమెట్టఎత్తిపోతల పథకం వైస్ చైర్మన్ గన్ని సత్తిబాబు కమిటీ సభ్యులు మండ గోవిందరాజు, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి ప్రశాంతికి వినతి పత్రం అందజేశారు. నీరందకా వేసిన పంటలు ఎ%శీ%డి పోతున్నాయని కలెక్టర్ కి విషయాన్ని తెలియజేశారు. కలెక్టర్ ఇరిగేషన్ ఈఈ కి ఈ విషయాన్ని తెలియజేశారు అని తొందరలోనే కొత్త ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారని వైస్ చైర్మన్ గన్ని సత్తిబాబు తెలియజేశారు.



# 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**






సోమవారము పట్టణం లోని కొత్త గడి రెసిడెన్షియల్ స్కూల్ నందు జిల్లా ఆరోగ్య వైద్య అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే) ను పురస్కరించుకొని పట్టణం లోని కొత్త గడి రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల లో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి చాల ప్రాదాన్యాత ఉందని, నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన ( నేషనల్ డి వార్మింగ్ డే) ను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయసు నుండి 19 సం " వయస్సు వారందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో గాని పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు మూడు సంవత్సరాల వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ వైద్యుల పర్యవేక్షణలోనే ఈ రోజు మాత్రలు వేయనునట్లు తెలిపారు.నులిపురుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని వాటి నివారణ కోసం తప్పనిసరిగా ఈ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.నులిపురుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, బలంగా లేకపోవడం లాంటి సమస్యలు వస్తాయని,ఈ సమస్యల నివారణ కు పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నం తినే ముందు కాళ్లు చేతులు, శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు అన్నారు.ఆల్బెండజోల్ మాత్రలు వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని, ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా వైద్యుల పర్యవేక్షణలో వేసుకోవడం మంచిదన్నారు.ఈరోజు తప్పిపోయిన పిల్లలకు రేపటినుండి 19వ తేదీ వరకు అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలను ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ గారి చేతుల మీదుగా కొంతమంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు.ఈ సవంత్సరం పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వంట గదిని పరిశీలించి బియ్యము నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రాకారమ భోజనం ఉండాలని, పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి లలితా దేవి, శిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, డాక్టర్ పవిత్ర, రెసిడెన్షియల్ వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ప్రోగ్రాం అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా ఆసుపత్రి లో కొత్తగా ఐదు మిషన్లు ప్రారంభం**

**తాండూరు, ఆగస్టు 11 :**

డయాలసిస్ పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలి ఆరోగ్యశ్రీ రాష్ట్ర జనరల్ మేనేజర్ డాక్టర్ రాంబాబు అన్నారు. సోమవారం తాండూరు జిల్లా ఆసుపత్రిని ఆరోగ్యశ్రీ రాష్ట్ర జనరల్ మేనేజర్ డాక్టర్ రాంబాబు, స్టేట్( %సఎవశీ%) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీనివాస్,ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీత ఉమ్మడి రంగారెడ్డి ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్ రెడ్డి ,వికారాబాద్ జిల్లా ఆరోగ్యశ్రీ ఇంచార్జ్ టీం లీడర్ వీరేశంతో కలసి సందర్శించి ప్రారంభించారు. ప్రస్తుతం ఆసుపత్రి లో 60 మంది పేషెంట్లు ఉన్నారని, నూతనంగా ఐదు మిషన్లు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. వీటితోపాటు 30 మంది డయాలసిస్ పేషెంట్లు లబ్ధి పొందే అవకాశం ఉందన్నారు. ఆరోగ్యశ్రీ సేవల కోసం ఫోన్ నెంబర్ 9492913384 సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ డయాలసిస్ అపెక్స్ మేనేజర్ కిషన్, కిషోర్ కుమార్ క్లినికల్ మేనేజర్ ఆరోగ్య మిత్రలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలి

## - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్యలు, ఇందిరమ్మ ఇల్లు, ఎలక్ట్రిసిటీ , గ్రామ పంచాయతి, విద్యాశాఖ, ఆసరా పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదులు సమర్పించారు.ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. సి ఎం ఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందొ చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్బంగా కలెక్టర్ అధికారులకు సూచించారు.కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందరు సమయ పాలన పాటిస్తూ అటెండన్స్ తప్పనిసరిగా ఉండాలని, మిగతా అందరు అధికారులు కూడా అటెండన్స్ రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి అధికారులు సమన్వయ ముతో ఘనంగా ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎ ఓ, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథ్ పూర్ కాగ్నా నది నుండి ఇసుక అనుమతులు ఇవ్వకండి

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు రైతుల వినతి**

**తాండూరు, ఆగస్టు 11 :**

విశ్వనాథ్ పూర్ కాగ్నా నది నుండి ఇసుక అనుమతులు ఇవ్వకండని వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను రైతులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యాలాల్ మండల మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ కక్ర వేణి (కాగ్నా )నదిలో ఇసుక తీయడం వలన రైతులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. నదిలో ఉన్న బోరు మోటర్ పనిచేయడం లేదని అన్నారు. రైతులను దృష్టిలో పెట్టుకుని ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వద్దని రైతుల తరపున కోరారు.జిల్లా కలెక్టర్ అందుకు సానుకూలంగా స్పందించి అనుమతులు ఇవ్వమని రైతులకు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు, జిల్లా కలెక్టర్ ని కలిసిన వారిలో విశ్వనాథ్ పూర్, యాలాల్ , గోవిందరావుపేట్ గ్రామాల రైతులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డీ, బుర్నపురి నాగప్ప,%ఎ%. మాధవ రెడ్డీ, అశోక్, గజ్జల్ల మల్లప్ప, అహ్మద్, బసప్ప పీర్నయిపల్లి భాస్కర చారి, బషీర్ తదితరులు ఉన్నారు.



# గ్రామంలోని ప్రజలు పెద్దలు చిన్నపిల్లలు ఎవరు కూడా వర్షంలో బయటికి రాకూడదు

**ఇంటి దగ్గరలోని ఇనుప స్తంభాలను కాలువలో**

**పారే నీళ్లను ముట్టుకోకూడదు**

**వర్షాలు తగ్గేంతవరకు జాగ్రత్తలు పాటించండి**

**ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డె రాములు**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామంలోని ఎక్కడ చూసినా తడిసి ముద్దవుతున్న రోడ్లు కాలువలు స్తంభాలు లాంటివి ఎన్నో ఉన్నాయని అదేవిధంగా గ్రామంలోని ప్రజలు పాడుబడ్డ ఇండ్లలో ఉండకుండా సురక్షితమైన ఇంట్లో ఉండేటట్లు చూసుకోవాలని ఇంటికి ఏమైనా కూలిపోయే పరిస్థితిలో ఉంటే వెంటనే దాన్ని సరి చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో ఎక్కడైనా ఇనుప స్తంభాలు ఉంటే దాని దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్త పాటించాలని తెలిపారు అదేవిధంగా. గ్రామ పక్కలో ఉన్నటువంటి పొలాల దగ్గర ఉన్న బావుల దగ్గర గాని బోరు మోటర్ల దగ్గర గాని వైర్ల దగ్గరికి గాని వెళ్లకుండా జాగ్రత్త పాటించాలని పేర్కొన్నారు భారీ వర్షాలకు బావులు నిండుగా నిలవడంతో పిల్లలను అటువైపు వెళ్ళకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పాటించాలని పేర్కొన్నారు వర్షాన్ని చూసి బయటికి వెళ్లాలన్నారు బండ్ల మీద కానీ వెళ్లేవారు జాగ్రత్తగా వెళ్లాలని కోరారు వర్షపు సూచన మేరకు లేదు అన్న సమయంలోనే బయటకు వెళ్లాలని అదేవిధంగా వర్షంలో కూడా ఎవరు బయటకు వెళ్లే ప్రయత్నం చేయకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన పేర్కొన్నారు.

# ఇందూర్పాటి గోపాల్ రెడ్డి ఎర్రజండా ఉద్యమానికి 35 సంవత్సరలు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ ప్రాంతంలో కుల నిర్మూలనక కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన ముఖ్యంగా మనువధానికి వెతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు అంటారని తనానికి వెతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్వహించారు వెట్టించాకిరికి వెతిరేకంగా హారుజనులను గిరిజనులను దేవాలయాల్లోకి వచ్చేలా ఎస్సీ ఎస్టీ . లను చైతన్యం పరిచాను దళిత వదలను అభివృద్ధి చెయ్యాలని దళిత వాడలో మౌలిక వసతులు కల్పించడం ఎన్నో పోరాటాలు నిర్వహించాం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఎర్రజండా తరపున నిలబడాలి అని కోరుకుంటున్నారు



# విద్యుత్ ప్రమాదం, రూ ఐదు లక్షల పరిహారం అందజేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు విద్యుత్ ప్రమాదంలో ఇటీవలప్రాణాలు కోల్పోయిన సుంకవల్లి వెంకటరత్నం కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఎక్స్గ్రేషియా రూ 5 లక్షలను కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం కూటమి నాయకులు కలిసి అందజేశారు. చాగల్లు మండలం మర్కొండపాడు గ్రామంలో ఇటీవల పొలం పనిచేస్తుండగా ప్రమాధవ శాత్తు విధ్యుత్ తీగలు తగిలి సుంకవల్లి వెంకటరత్నం మృతిచెందారు. విధ్యుత్ షాక్ తో మృతి చెందిన వారికి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు అందించే ఎక్స్గ్రేషియా ను వారి భార్య పద్మావతి కి రూ. 5 లక్షలు అందించిన కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ఏఎంసి ఛైర్మన్ నాదెళ్ళ శ్రీరామ్ చౌదరి మాజీ ఏఎంసి చైర్మెన్ ఆళ్ల హరిబాబు సుంకవల్లి రమేష్ , బండి శ్రీను , మద్దిపాటి విరాఘవాలు , పుసులూరి అనిల్
కూటమి నాయకులు పాల్గొన్నారు.



# మా గోడు వినండి, పరిష్కారం చూపండి!"

**హైమద్ గూడ నీలగిరి వార్త ఆగస్టు 11**

అహ్మద్గూడ ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ రోజు హరీశ్ రావు సమక్షంలో డబుల్ బెడ్రూం హౌసింగ్ కాలనీలోని లబ్ధిదారుల గుండెల్లో మెలిపెట్టే సమస్యలను ఆవిష్కరించారు. "మా గోడు వినండి, పరిష్కారం చూపండి!" అంటూ వారు హరీష్ రావుని కోరారు. ఈ సమస్యలు కేవలం ఇళ్లలో నివసించే వారి జీవనాన్ని కాదు, వారి ఆశలను కూడా అంధకారంలోకి నెట్టేస్తున్నాయి

1. %ఎవీఔూదీ% సేవలు: సంప్ వరకూ రాక, జేబులు ఖాళీ చేస్తున్న లైన్‌మన్! డబుల్ బెడ్రూం కాలనీలోని సంప్ వరకు %ఎవీఔూదీ% నీటి సరఫరా అందడం లేదు. కాలనీ సరిహద్దు వరకే వారి సేవలు పరిమితం! ఫలితం? లబ్ధిదారులు ప్రతి నెలా %ఎవీఔూదీ% లైన్‌మన్‌కు "జీతం" చెల్లించి, మెయిన్ పైపు వాల్వ్ తెరిపించుకోవాల్సి వస్తోంది. ఇది సేవ కాదు, జేబుకు గుండు అని లబ్ధిదారుల ఆవేదన!
2. జనరేటర్లు లేక, వృద్ధుల గుండెల్లో గుబులు! ప్రభుత్వం బిల్లులు చెల్లించినా, డబుల్ బెడ్రూం భవనాలకు జనరేటర్లు ఇప్పటికీ అందని ఊసే! కరెంటు పోయినప్పుడు, వృద్ధులు అంధకారంలో మెట్లు ఎక్కాల్సిన దుస్థితి. ఒక్కోసారి ఇళ్లకు చేరుకోవడం కన్నా, ఎవరెస్ట్ ఎక్కడం సులభం అనిపిస్తోందంటున్నారు నివాసితులు.
3. %ూూ% పనిచేయక, దుర్వాసనతో ఊపిరాడని జీవనం! సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (%ూూ%) బిల్లులు చెల్లించినా, అది పనిచేయడం లేదు. ఫలితంగా, మలినజలం బయటకు ప్రవహిస్తూ భవనాల చుట్టూ దుర్వాసన వెదజల్లుతోంది. "మా ఇళ్లు డబుల్ బెడ్రూం కాదు, దుర్వాసన గదులయ్యాయి!" అని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సమస్యలను తక్షణం పరిష్కరించి, డబుల్ బెడ్రూం లబ్ధిదారులకు న్యాయం చేయాలని అహ్మద్గూడ ప్రెస్ క్లబ్ సభ్యులు హరీశ్ రావు ఉద్వేగంతో కోరారు. ఇప్పుడు అందరి చూపు హరీశ్ రావు తదుపరి చర్యలపైనే! ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న హాయ్ మధు గూడా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కుమ్మరి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సందీప్, కార్యదర్శి గడ్డం వినోద్, జంగిలి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖ అధికారి 2 గా త్రినాధరావు

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



ఆర్ జి డి ఆదేశాలతో మండల నూతన విద్యాశాఖ అధికారి -2 గా బీ హెచ్ వి ఏ ఎస్ ఏ త్రినాధ రావు అదనపు బాధ్యతలను స్వీకరించారు, సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జోలాపూట్ ప్రధానో పాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నానని ఆర్ జె డి ఉత్తర్వుల మేరకు మండల విద్యాశాఖ అధికారి - 2 గా బాధ్యతలు స్వీకరించాను అని అన్నారు, మండలంలో విద్య అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు తిరుపతి రావు, సి అర్ పి లు ఈశ్వరరావు ,హరి, గౌరీ శంకర్, సురేష్ సూర్యనారాయణ, పి టి ఐ శకుంతల, కామేష్ పాల్గొన్నారు.

# కొట్నపల్లి క్వారీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా బాధిత గ్రామాల ఏకగ్రీవ తీర్మానం

**హుకుంపేట నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలం: కొట్నాపల్లి పంచాయితీ,గ్రామ ప్రజలు తమ గ్రామ పరిధిలో జరుగుతున్న క్వారీ కార్యకలాపాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వాటిని తక్షణమే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదమైందని.గ్రామస్థుల ఆరోపణలు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రారంభంలో "3 సంవత్సరాల పాటు మాత్రమే" క్వారీ పనిచేస్తుందని భరోసా ఇచ్చి భూ యజమానుల నుండి సంతకాలు తీసుకున్నారని, కానీ కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.తరువాత కాల వ్యవధి 5 సంవత్సరాలు, ఆపై 10 సంవత్సరాల అగ్రిమెంట్‌గా మారిందని, ఈ ప్రక్రియలో కొంతమంది సంతకాలు దొంగ ఫోర్జరీ చేయబడ్డాయని గ్రామస్థులు తెలిపారు.

**క్వారీ ప్రభావం గ్రామస్థులు పేర్కొన్న నష్టాలు:**

ఆరోగ్య నష్టం: గాలి మరియు శబ్ద కాలుష్యం పెరిగి, పెద్దలు, చిన్నపిల్లలు, గర్భిణులు శ్వాస సమస్యలు ఎదుర్కొంటున్నారు, బ్లాస్టింగ్ వల్ల ఇళ్ల గోడలకు బీటలు, పగుళ్లు వస్తున్నాయి, భూగర్భజలాల తగ్గుదల, వ్యవసాయ భూముల పాడుబాటు పడుతున్నాయని, అడవి ప్రాంతాలు, జంతు జాతులు నశించడంబీ చెరువులు, నీటి మూలాలు నాశనం కావడం జరుగుతుంది , సామాజిక నష్టం కలుగుతుందని గ్రామస్థుల ఐక్యత దెబ్బతినడం, అధికార వ్యవస్థపై నమ్మకం తగ్గిపోతుందని చెప్పారు.

బాధితుల డిమాండ్లు గ్రామ ప్రజలు స్పష్టంగా తమ డిమాండ్లను మీడియా ద్వారా వెల్లడించారు,క్వారీని శాశ్వతంగా మూసివేయాలి,భూములను మునుపటి స్థితికి తీసుకువచ్చి యజమానులకు అప్పగించాలి,ఆరోగ్య, ఆస్తి నష్టాలకు సరైన నష్ట పరిహారం చెల్లించాలి.%శ్రీ%,దొంగ సంతకాలపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో గ్రామ అంగీకారం లేకుండా ఏ పరిశ్రమలకు అనుమతి





ఇవ్వకూడదు,అధికారుల స్పందన గ్రామస్థుల ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్, సంబంధిత మైనింగ్ అధికారులు స్పందించాలి, లేనియెడల గ్రామస్థుల పోరాటం మరింత ఉధృతమవుతుందని స్థానిక బాధిత ప్రజలు హెచ్చరించారు.

# విద్యాభివృద్ధితోనే దేశ అభివృద్ధి సర్పంచ్ పి. రామ్మూర్తి

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

విద్యాభివృద్ధి తోనే దేశ అభివృద్ధి ఉంటుందని కొల్లాపూటు పంచాయతీ సర్పంచ్ పి.రామ్మూర్తి చెప్పారు. మండలంలో గల కొల్లాపూటు గ్రామపంచాయతీ పరిధిగల బిట్రగండ,మున్నిగూడ గ్రామాల జిపిఎస్ పాఠశాలలను పంచాయితీ సెక్రెటరీ గురుమూర్తి పలువురు కలిసి సోమవారం పాఠశాలలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్మూర్తి మాట్లాడుతూ విద్య అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సధ్యపడుతుందని అన్నారు. అభ్యసిస్తున్న విద్యార్థులతో విద్య ప్రమాణాలు విద్యార్థులచే అడిగి తెలుసుకునీ సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతిరోజు క్రమం తప్పకుండ పాఠశాలకు హాజరు అవ్వాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విని మీ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అనంతరం సెక్రటరీ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తినేముందు సబ్బుతో రెండు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, వేడి చేసిన నీరు చల్లార్చి వడబోసి త్రాగాలని విద్యార్థులకు సలహా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బి. సుందర్, సింహాచలం సచివాలయం సిబ్బంది, విద్య కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.



# రాహుల్ ప్రియాంక గాంధీల అరెస్టుకు నిరసనలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో కొవ్వూరు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ ఎండి ఫసి ఉల్లా బేగ్ ఆధ్వర్యంలో మూడు మండలాల కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలతో సోమవారం కాపవరం లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిర్యాలీ చేశారు.

ఢిల్లీ కాంగ్రెస్ అగ్ర నేతలు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ని పోలీసులు అరెస్ట్ చేశారు వీరితో పాటు పలువురు ఇండియా కూటమి ఎంపీలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఓట్ చోరీ అనే అంశంపై ఎలక్షన్ కమిషన్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేస్తుండగా ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మరియు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారిని మరియు ఇండియా కూటమి నాయకుల అరెస్ట్ కు నిరసనగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎండి ఫాసి ఉల్లాహ్ బేగ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్ చేసిన తప్పులను పూర్తి సాక్షాదారాలతో 70 నిమిషాల పాటు భారతదేశ మీడియా ముందు ఉంచితే దానికి సరైన సమాధానం చెప్పలేక ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఎలక్షన్ కమిషన్ మరియు భాజపా పార్టీ. న్యాయం కావాలని కోరుతూ ఈ రోజున శాంతియుతంగా కూటమి నేతలు అరెస్టు చేయడం, ప్రజాస్వామ్యం ఖూనీ చేసినట్లేనని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాను. ఒకే వ్యక్తి ఒకే ఓటు అనే నినాదంతో మా నాయకుడు రాహుల్ గాంధీ చేస్తున్న ఈ పోరాటానికి యావత్ భారతదేశం కాక ప్రపంచంలో నలుమూలలా ఉన్న భారతీయులందరూ మద్దతు తెలుపుతున్నందుకు బిజెపి ఎలక్షన్ కమిషన్ తట్టుకోలేక వారిని ఈరోజు అరెస్ట్ చేయడం ఏదైతే ఉందో అది బిజెపి ప్రభుత్వం యొక్క పిరికి చర్య ప్రజాస్వామ్యంలో ఓటుతో ప్రభుత్వాలు ఎన్నుకోబడతాయో అటువంటి ఓట్లనే ఇంత పెద్ద ఎత్తున దొంగ ఓట్లు సృష్టిస్తుంటే అసలు ప్రజాస్వామ్యం ఉందా అని మేము ప్రశ్నిస్తున్నాం.రాహుల్ గాంధీకి మా పూర్తి మద్దతుని తెలియజేస్తున్నాం.బిజెపి మరియు ఎలక్షన్ కమిషన్ కి హెచ్చరిక జారీ చేస్తున్నాం .మీరు చేసిన తప్పులను సరిదిద్దుకోని. రాజీనామా చేయాలని మద్దతుతో ప్రజా నాయకుడు అయినటువంటి రాహుల్ గాంధీ గారిని ఈ విధంగా వేధించి మీరు ప్రజల్లో ఇంకా చులకన అవుతారు. అన్నారు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శాఖ పుల్లారావు కోవూరు మండల పట్టణ అధ్యక్షులు బొచ్చు బుచ్చిబాబు, చాగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్ట సుబ్బారావు, తాళ్లపూడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్, కొవ్వూరు నియోజకవర్గం ఓబీసీ సెల్ అధ్యక్షులు అయినం సుబ్రహ్మణ్యం మరియు కొవ్వూరు నియోజవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ అబ్దుల్ బాదుషా పాల్గొన్నారు.




# నివాసముంటున్న కాలనీకి, సాగులో ఉన్న భూమికి రక్షణ కల్పించాలి

## - చుట్టుమెట్ట గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కి వినతి

**అల్లూరి జిల్లా పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా జీ మాడుగుల మండల కేంద్రానికి కూతవీటి దూరంలో ఉన్న చుట్టుమెట్ట గ్రామస్తులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అమర్ ఆధ్వర్యంలో సోమవారం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి కలిసి నివాసముంటున్న కాలనీ సాగులో ఉన్న భూమిని హక్కు కల్పించాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1960 లో మా తాతలు తండ్రులు ఈ గ్రామం స్థాపించారని ఆనాటి నుండి నేటి వరకు మేము నిర్మించుకున్న గృహాలకు ఇంటి పన్ను రసీదు కడుతున్నామని సుమారుగా 60 సంవత్సరాలు పైబడి ఈ గ్రామంలో నివసిస్తున్నామని అయితే మత్స్యరాస వెంకటరాజు కుటుంబకులు అనగా మత్స్యరాస సన్యాసిరాజు కుటుంబీకులు ఈ భూమి మాధవి మాకు పట్ట ఉందని మీరు తక్షణమే ఖాళీ చేయాలని గ్రామస్తులతో వాకువాదం దిగుతున్నారన్నారు. గతంలో 2016 సంవత్సరంలో గొడవలు దిగడంతో ఆనాడు ఉన్న తాసిల్దార్ పాడి పంతులు, అలాగే పిసా కమిటీ తీర్మానం చేసి ఆ గ్రామంలో ఉన్న భూమికి మీరు పోవద్దని వారికి పూర్తి హక్కు ఆ గ్రామస్తులకే ఉందని చెప్పడంతో కొన్ని సంవత్సరాలు గుప్ చెప్పగా ఉంటూ మళ్లీ 2025 ఆగస్టు 8వ తేదీన కుటుంబీకులు కలిసి మరలా వచ్చి గ్రామస్తులు నిర్మిస్తున్నటువంటి గృహాలు తక్షణమే నిలిపివేయాలని ఈ భూమి మాదని వాగ్వాదానికి దిగారు. దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా కంగుతిని గ్రామస్తులు అందరూ భయాందోళనలకు గురై తక్షణమే జిల్లా కలెక్టర్ తో కలిసి మా సమస్య విన్నవించాలని వచ్చామన్నారు. అయితే ఈ భూమి సర్వే నెంబర్ 35లో రెండు ఎకరాల 44 సెంట్లు కలదు అలాగే మూడు ఎకరాల ఒక సెంటు కలదు మొత్తం ఐదు ఎకరాల 45 సెంట్లు చుట్టుమట్ట గ్రామం నిర్మితమై ఉంది దీనిపై ఎలాగైనా మాకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కి విన్నవించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సనుకూలంగా స్పందించి మీ సమస్య పరిష్కారం మార్గం చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# దుబ్రిగూడ మండల కేంద్ర సమస్యలను పరిష్కరించాలి

## కలెక్టర్ కు టిడిపి శ్రేణులు వినతి

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండల కేంద్రమైన డుంబ్రిగూడ గ్రామంలో గల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల టిడిపి శ్రేణులు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలోని ముఖ్యంగా డ్రైనేజీ, సిసి రోడ్లు, కమ్యూనిటీ భవనానికి తాగునీరు బోరు, స్మశాన వాటికకు సీసీ రోడ్డు, తాగునీరు సౌకర్యా కల్పనకై వినతి ద్వారా కలెక్టర్ దృష్టికి పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ టీఎన్టీయు ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు టి సుబ్బారావు, పోతంగి పంచాయితీ సూపర్ ఎంపీటీసీ ఎం సింహాద్రి పాల్గొన్నారు.



# నోటీసులు అంటించడానికి వెళ్లిన అధికారిపై దౌర్జన్యం

## - ప్రజాదర్బార్ లో ఫిర్యాదు చేసిన దేవుడమ్మ

**బుచ్చయ్యపేట/చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

బుచ్చయ్యపేట మండలంలోని పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామంలోని గోకివాడ దేవుడమ్మ కు చెందిన ఇంటి లోపలికి వెళ్లకుండా అడ్డంగా గోడ నిర్మించడం పట్ల స్పందన లో వచ్చిన ఫిర్యాదు మేరకు దీనిని మానవ హక్కుల ఉల్లంఘన మరియు ఈజిమెంట్ యాక్ట్ ప్రకారం ఏళ్ల తరబడి నడుస్తున్న దారిని అడ్డగించకూడదని గ్రామానికి చెందిన గోకివాడ నాయుడు కు గ్రామపంచాయతీ కార్యదర్శి నోటీసులు అందజేసి 24 గంటల సమయంలోపల గోడ తొలగించాలని లేకపోతే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం జరిమానా కట్టవలసి వస్తుందని తదుపరి శాఖ పరమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని సంబంధించిన నోటీసులో పొందుపరిచి గోడకు అతికించినట్లు పంచాయతీ కార్యదర్శి వినయ్ తెలిపారు. ఇంటి లోపలికి వెళ్లకుండా అడ్డంగా గోడ నిర్మించాలని స్పందన లో వచ్చిన ఫిర్యాదు మేరకు గోడను తొలగించాలని ఉన్నతాధికారుల ఆదేశాలతో నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన పంచాయతీ కార్యదర్శి పై అక్రమ నిర్మాణం చేపట్టిన గోకివాడ నాయుడు దురుసుగా ప్రవర్తించడమే కాక బెదిరింపులకు పాల్పడడం తగదని, అధికారులను ఈ విధంగా బెదిరించిన వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పలు ప్రజా సంఘాలు మండిపడ్డాయి.





# నూతన చట్టాలకు అనుగుణంగా కేసులు పూర్తి చేయాలి

## అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా

**అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

నూతన చట్టాలకు అనుగుణంగా కేసులను సత్వరంగా పరిష్కరించాలని అనకాపల్లి జిల్లా తుహిన్ సిన్హా సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ శాఖ పనితీరును సమీక్షిస్తూ, ఎస్పీఅధికారులకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు.ఎస్పీ మాట్లాడుతూ నూతన చట్టాల ప్రకారం కేసుల దర్యాప్తును త్వరగా పూర్తి చేసి, నిందితులను అరెస్టు చేయడం,నిర్ణీత సమయానికి చార్జిషీట్ దాఖలు చేయడం అనివార్యమని పేర్కొన్నారు.నూతన సాంకేతిక సేవల వినియోగం లో భాగంగా "ఈ సాక్ష్య" యాప్, "ఈ సమన్స్", ఆన్లైన్ ఫిర్యాదులు, జీరో ఎఫ్ఐఆర్ వంటి సాంకేతిక విధానాలను పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా %d% విస్తృతంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యక్ష, ఆన్లైన్ సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు ప్రత్యక్షంగా పాల్గొన్నారు, జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



# అధికారుల మెప్పుకోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు

## ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**




అధికారుల మెప్పు కోసం ఏకలవ్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మించం గిపుట్టు మండలం లబ్బూరు గ్రామ సమీపంలో అసంపూర్తిగా ఉన్న ఏకలవ్య పాఠశాల భవనాలలోకి పిల్లలను పెదబయలు నుంచి తరలించవద్దని విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు అరికాలు చుట్టు ప్రాధేయపడుతున్న అధికారుల మెప్పు కోసం విద్యార్థిని విద్యార్థులకు తరలించే ప్రయత్నాలు అధికారులు చేస్తున్నారని, తల్లితండ్రుల గోడు వినకుండా విద్యార్థుల సంక్షేమం, రక్షణ చూడకుండా విద్యార్థులను తరలిస్తే ఏ విద్యార్థికైనా జరగరానిది ఏమి జరిగినా పూర్తి బాధ్యత పాఠశాల యాజమాన్యం, అధికారులదేనన్నారు. గతవారం క్రితం పేరెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్, అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలసి విన్నవించడం జరిగిందన్నారు భవనాలు పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగిన తర్వాతే తమ పిల్లలను అక్కడ పంపించాలని అధికారులను కోరగా జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ భవనాలు పూర్తయిన తర్వాతనే పాఠశాల విద్యార్థిని విద్యార్థులను తరలించాలని చెప్పిన అది వినకుండా పాఠశాల యాజమాన్యం అసంపూర్తి భవనాలు, బిల్డింగ్స్ పూర్తిస్థాయిలో కాకుండానే విద్యార్థులను తరలించే ప్రక్రియ మానుకోవాలని విద్యార్థులకు ఏం జరిగినా పూర్తి బాధ్యత పాఠశాల యజమాన్యమే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని డిమాండ్ చేశారు.

# హత్య కేసు ముద్దాయి పైలి ప్రత్యర్థి వర్గం దాడి యత్నం

## కారం చల్లి ఇనుప రాడ్లతో దాడి

**మార్కాపురం ఆగస్టు 11 నీలగిరి వార్త: ప్రతినిధి మల్లికార్జున**



హత్య కేసు ముద్దాయి ప్రత్యర్థి వర్గం దుండ గులు కారం చెల్లి ఇనుప రాడ్ లతో దాడికి ప్రయత్నించిన సంఘటన మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సోమవారం జరిగింది, ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన బాపిరెడ్డి హత్య కేసులో ముద్దాయిగా ఉన్నాడు, కాగా సోమవారం మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ లో సదరు ముద్దాయిపై ముండ్లమూరు గ్రామానికి చెందిన వెంగళరెడ్డి బాపిరెడ్డిపై కారం చల్లి ఇనుప రాడ్ తో దాడికి దిగాడు. ఈ సందర్భంగా అక్కడి ప్రయాణికులు గట్టిగా కేకలు వేయడంతో వెంగళరెడ్డి అక్కడినుంచి పరారు అయ్యాడు. బాధితుడు అయిన ముద్దాయి బాపిరెడ్డి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సమీపంలోని కోర్టులోనికి పరుగులు తీశాడు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని చెప్పడంతో బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనితో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఆరంభ శూరత్వమే తప్ప ఆచరణలోకి తేలేకపోయారు

**రూ 35 కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరు అయ్యాయి**

**గాలి వెలుతురు సరిగా లేక మరల రోడ్డుపైన కూరగాయలు అమ్ముతున్న వ్యాపారులు**

**రెండు మూడు రోజుల్లో కలెక్టర్ కు నివేదిక సమర్పించి వాడుకలోకి తెచ్చేందుకు చర్యలు**

**మార్కెటింగ్ మున్సిపల్ అధికారులతో కలిసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఆరంభ శూరత్వమే తప్ప ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను గత ప్రభుత్వం ఆచరణలోకి తేలేకపోయిందని రూ 35 కోట్లు పెట్టి నిర్మించిన మార్కెట్ గాలి వెలుతురు లేక వెలవెల పోతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మార్కెటింగ్, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి వాడకంలోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మూడేళ్లుగా వాడకంలో లేదన్నారు.
కెసిఆర్ ప్రారంభించిన తర్వాత నాలుగు రోజులు మాత్రమే నడిపారని గాలి వెలుతురు సరిగా లేక వ్యాపారులు తిరిగి రోడ్లపై పెట్టి వ్యాపారం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ విషయమై మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి , జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెట్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వాడకంలోకి తేవాలని కోరగా స్పందించిన వారు మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులను సందర్శించాల్సిందిగా తెలిపారని అన్నారు. అధికారులు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ విషయంలో మార్కెటింగ్ శాఖ మున్సిపాలిటీకి ఇబ్బందులు ఉన్నాయని వాటిని సరిచేసుకొని తగిన చర్యలు తీసుకొని వాడకల్లోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయమే రెండు మూడు రోజుల్లో కలెక్టర్ కు నివేదిక సమర్పించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఎస్సీ లక్ష్మణ్ గౌడ్, డిఈ రవికుమార్, మార్కెట్ సెక్రటరీ ఎండి ఫసియోద్దీన్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఈఈ కిరణ్ తో పాటు అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.





# అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చరమందరాజు**

నీలగిరి వార్త హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో కొలువై భక్తుల కోరిక కోర్కెలు తీరుస్తూ భక్తుల పాలిట కొంగు బంగారమైన ముత్యాలమ్మ జాతర తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతుంది.అట్టి జాతర ఈనెల 17,18,21వ,తేదీలలో జరుగుతుందని,జాతరను ప్రశాంతంగా జరుపుకోవడానికి పట్టణ ప్రజలంతా సహకరించాలని హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చరమందరాజు ఒక ప్రకటనలో కోరారు.

సోమవారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 17,18 తేదీలలో జరుగు ముత్యాలమ్మ జాతర,21వ,తేదీన జరగనున్న శ్రీ కనకదుర్గమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గత సంవత్సరం మాదిరిగా ప్రణాళిక బద్ధంగా జాతర నిర్వహించాలని కమిటీ సభ్యులకు,ప్రజలకు సూచించారు. రెండు ముత్యాలమ్మ ఆలయాలు,శ్రీ కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణాలలో ఎటువంటి రాజకీయ,సామాజిక, ఆధ్యాత్మిక సంబంధింత ఫ్లెక్సీలు పెట్టరాదని తెలిపారు.జాతరలో డిజేలకు అనుమతి లేదని,జాతరకు కావలసిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామని కమిటి సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ముత్యాలమ్మ జాతర కమిటీ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కస్తూర్బా పాఠశాల ఆకస్మిక తనిఖీ

**సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు 11:

చండూరు పట్టణంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిలో ఆహార పదార్థాలు కూరగాయలను పరిశీలించారు. భోజనంలో రుచి చూసి ఆహారంలో నాణ్యత పరిశీలన చేశారు. సుచి శుభ్రత తో పాటు రుచితో నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిన నాణ్యత పెరగలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థుల సంఖ్యకు వండిన ఆహారానికి పొంతన లేకుండా ఉండడంతో,వండిన ఆహారం ఇంతమంది విద్యార్థులకు ఎలా సరిపోతుందంటూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.డార్మెటరీ హాల్స్ తరగతి గదులు వంటగది పాఠశాల ను, చుట్టూ పరిసరాల పరిశీలించారు. సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వేడి నీటి సదుపాయం, పడుకోవడానికి బెడ్స్ పరుపులు, బ్లాంకెట్స్ , ఆట స్థలం బాత్రూమ్స్, టాయిలెట్స్ కల్పించాలని విద్యార్థులు ఎమ్మెల్యేకు చెప్పడంతో, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థినులు కోరిన అంశాలను కల్పిస్తానని హామీ హామీ ఇచ్చారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, ట్రస్మ జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, పార్టీ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, పల్లె వెంకన్న,కోడిగిరి బాబు, గంట సత్యం, మారయ్య తదితరులు ఉన్నారు.



# తిరంగా ర్యాలి నిర్వహించాలి

నీలగిరి వార్త, సూర్యాపేట

ఆగష్టు 15 వతేదిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరంగా ర్యాలీ నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ శక్తి కేంద్ర ఇన్చార్జిల సమావేశం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా హర్ ఘర్ తిరంగా యాత్ర లో భాగంగా ప్రతి పోలింగ్ బూత్ లో తమ ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలన్నారు.. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రతి పోలింగ్ బూత్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం నియోజకవర్గ కేంద్రంలో తిరంగా యాత్ర నిర్వహించాలన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందన్నారు.....
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కీషన్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, జిల్లా సీనియర్ నాయకులు రంగరాజు రుక్మారావు, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు



# మనిషికి జన్మనిచ్చేది అమ్మ అయితే పునర్జన్మ నిచ్చేది రక్తదాత

**- జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్**

నీలగిరి వార్త హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని ప్రయివేట్ వైద్యశాలలో సోమవారం వయసు మళ్లిన పెద్దావిడకు రక్తం తక్కువగా ఉందని,అత్యవసరంగా 'ఏ' పాజిటివ్ రక్తం కావాలి అని నాగుల్ మీరా జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు పారా సాయి,పిల్లి.శివశంకర్ లకు సమాచారం అందివ్వడంతో తక్షణమే స్పందించిన జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి. శివశంకర్ 'ఏ' పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ కటారి లిఖిత్ తో మాట్లాడి రక్తదానం చేయించడం జరిగింది.



ఈ సందర్భంగా జన చైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి.శివశంకర్ మాట్లాడుతూ రక్తదానం అనేది చాలా గొప్ప పనని,రక్తాన్ని సృష్టించలేమని,దానం మాత్రమే చేయగలమని అన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి మనిషి సంవత్సరానికి రెండు,మూడు మార్లు రక్తదానం చేయవచ్చని,ప్రతి మనిషి చేస్తున్న రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని, రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన కటారి లిఖిత్ కి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.రక్త దానానికి కుల,మతం లేదని,ప్రజలకు, యువతకు రక్తదానం చేయడం పట్ల తాము అవగాహన కల్పిస్తూ, ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతామని అన్నారు జన చైతన్య ట్రస్ట్ సభ్యులు.

# దేవరకొండకు చేరిన యాదవుల రేజాంగ్ లా కలశ యాత్ర

దేవరకొండ నీలగిరి వార్త

దేశవ్యాప్తంగా బయలుదేరినటువంటి యాదవుల రేజాంగ్ లా కలశ యాత్ర దేవరకొండ పట్టణానికి సోమవారం రాత్రి చేరుకుంది. ఈ సందర్భంగా యాత్రను యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరై స్వాగతం పలికారు. యాత్ర విచ్చేయుచున్న సందర్భంగా యాత్రను విజయవంతం చేయాలని అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కన్వీనర్ జక్కుల శ్రీనయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ పట్టణ పురవీధుల గుండా మంగళవారం ఉదయం 10 గంటలకు మధ్యలమ్మ తల్లి దేవాలయం నుండి యాత్ర కొనసాగుతుందని ఆయన తెలిపారు. భారత యాదవ సైనిక వీరులు 114 మంది వీరమరణం పొందిన ప్రదేశం రేజాంగ్ లా అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బయలుదేరినటువంటి ఈ యాత్ర లో యాదవ సోదరులు పెద్ద ఎత్తున హాజరై పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, లోగండి గోవర్ధన్ యాదవ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ యాదవ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొంద్ర మల్లేశ్వరి, తిమ్మాపురం పిఎసిఎస్ చైర్మన్ కొంద్ర శ్రీశైలం యాదవ్ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్ కుమార్, ఎన్విటి, నేతాల వెంకటేష్ యాదవ్, వెంకటయ్య యాదవ్ ,ముత్తయ్య యాదవ్, కొంద్ర మహేష్ యాదవ్, నేతల గిరి యాదవ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి**

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు 11:

రాష్ట్ర ప్రభుత్వంలో జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇద్దరు మంత్రులుగా ఉన్నారు. వారి దగ్గరికి పోయి నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు.సోమవారం చండూరు పట్టణ కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధి ఏ విధంగా ఉందో, ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసింది ఏమి లేదని ఆరోపించారు. నిధులు లేకుండా అధికారులపై ఒత్తిడి చేస్తే ప్రయోజనం ఉండదని, నిధులు తెచ్చి సాగునీరు, తాగునీరు కొరకు శశిలేటి వాగు ఫీడల్ ఛానల్ మరియు వెల్మ కన్న ఫీడల్ చానలు మిగతా ఫీడెల్ ఛానల్ ద్వారా చెరువులు కుంటలు నింపి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మంత్రులను ,ఎంపీలను నియోజకవర్గంలో పర్యటించకుండా రాజగోపాల్ రెడ్డి అడ్డుపడితే అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.నీ పదవులకు నేను అడ్డు కాదు నువ్వు ఏ పదవన్న తెచ్చుకో కానీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నది నా లక్ష్యమని కృష్ణారెడ్డి వెల్లడించారు.
అనంతరం మర్రిగూడ మండల కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులను,కార్యకర్తలను కలిశారు. టీ తాగుతూ చిట్ చాట్ గా ముచ్చటించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.





# మూసి బీసీ గురుకుల పాఠశాలలో సమావేశం

**మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం**

దేవరకొండ నీలగిరి వార్త

కేతేపల్లి మండలం బొప్పారం గ్రామంలో గల మహాత్మ జ్యోతి బాపులే మూసి గురుకుల పాఠశాలలో మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ప్రిన్సిపాల్ వి. సుధాకర్ అధ్యక్షత వహించగా 8, 9 ,10, తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల తో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు సలహాలు సమస్యలు ప్రిన్సిపాల్ కు తెలియజేశారు. అందుకు సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి సమస్యల పరిష్కారానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇప్పటికే సానుకూలంగా స్పందించారని తెలిపారు. తాను ప్రిన్సిపాల్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన వెంటనే మంచినీటి సమస్యపై ఎమ్మెల్యేకు వివరించగా వెంటనే స్పందించి ఆర్వో ప్లాంటు ను మంజూరు చేయడం జరిగిందని తల్లిదండ్రులకు గుర్తు చేశారు. పాఠశాల భవన నిర్మాణంలో జరిగే జాప్యతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని మీరు కూడా మాతో కలిసి రావాలని తల్లిదండ్రులకు సూచించగా తల్లిదండ్రులు సైతం సానుకూలతను వ్యక్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తల్లిదండ్రులు సైతం భవిష్యత్తు ప్రణాళికలను పరిష్కార దిశగా ముందుకు వెళుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తారు. పాఠశాల అభివృద్ధిలో ఎమ్మెల్యే కృషి పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



# ముదిగొండ మండలంలో రైతులకు రైతు బీమా దరఖాస్తుకు పిలుపు

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 11.



ముదిగొండ: కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు రైతు బీమా కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి ఎస్. సరిత సూచించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు, అలాగే గతంలో దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.రైతు బీమా పథకం కింద రైతులు మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి ఆర్థిక భరోసా అందించబడుతుందని, కాబట్టి అర్హులైన ప్రతి రైతు ఈ పథకానికి తప్పనిసరిగా దరఖాస్తు చేయాలని సూచించారు. దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ ఆగస్టు 13, 2025గా నిర్ణయించబడిందని తెలిపారు.దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్‌ను జత చేసి సమర్పించాలని ఆమె కోరారు. రైతులు మండల వ్యవసాయ కార్యాలయంలో లేదా సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద ఫారాలను పొందవచ్చని తెలిపారు.ముదిగొండ మండలంలోని అర్హులైన రైతులంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని రైతు బీమా పథకంలో చేరాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# క్రీడల్లో రాణించే వారికి ప్రోత్సహిస్తాం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

క్రీడల్లో రాణించే పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రోత్సాహం అందించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జె ఎన్ ఎస్ గ్రౌండ్లో నిర్వహించిన లాన్ టెన్నిస్ పోటీల్లో డబుల్స్ విభాగంలో విజేతలుగా నిలిచిన ఏ. ఆర్ ఏసీపీ నాగయ్య, రిజర్వ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ ను పోలీస్ కమిషనర్ సోమవారం సీపీ క్యాంపు కార్యాలయములో అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్. మాట్లాడుతూ నిరంతరం విధి నిర్వహణలో బిజీగా వుండే పోలీసులకు క్రీడలు అటవీడుపుగా వుండటంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని. ముఖ్యంగా క్రీడల్లో రాణించే వారికి శాఖపరమైన ప్రోత్సాహకాలతో పాటు నగదు రివార్డ్ లను అందజేయడం జరుగుతుందని సీపీ తెలిపారు.




# 40వ డివిజన్లో 19 సంవత్సరాల లోపు పిల్లలకు రోగ నిరోధక టీకాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

19 సంవత్సరం వయసులోపు పిల్లలకు రోగ నిరోధ శక్తి పొందుటకు ఆల్బండ జోల్ టాబ్లెట్స్ ఎంతో ఉపయోగపడతాయని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు సోమవారం రోజున డివిజన్లోని ఉర్సు శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో ఎస్ఆర్ఆర్ తోట ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆశా వర్కర్ అనిత ఆధ్వర్యంలో కార్పొరేటర్ మరుపల్ల రవి 105 మంది విద్యార్థులకు ఆల్బండ జోల్ టాబ్లెట్స్ వేసినారు చిన్నపిల్లలకు కడుపులో నులిపురుగులు ఉండటం వలన రక్తహీనతతో బలహీనంగా ఉండి బరువు తగ్గడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి పిల్లలకు ఉచితంగా ప్రభుత్వం నులిపురుగుల నివారణ కోసం ఆల్బండ జోన్ టాబ్లెట్స్ పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి చిన్న పిల్లలు ఉపయోగించుకోవాలని కోరారు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడినచో వెంటనే వారి తల్లిదండ్రులుతమ పిల్లలను డాక్టర్లను సంప్రదించి వైద్యం పొందుటకు శ్రద్ధ వహించాలని కోరారు.



# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం

## - ప్రజావాణికి 175 అర్జీలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 175 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై. వి.గణేష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# రామన్నపేట స్మశాన వాటిక అభివృద్ధి పనులకు కోసం ప్రజావాణిలో కమిషనర్ కు వినతి పత్రం అందజేత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని రామన్నపేటలోని స్మశాన వాటిక 2016 వరకు కనీస మౌలిక వసతులు లేకుండా చెత్తాచెదారం తో నిండి ఉండేది. ఈ విషయాన్ని గమనించిన స్థానికుడు అయినా ప్రస్తుతం కీర్తిశేషులు అప్పటి శ్రీరామ శ్రీనివాస్ కమీషనర్ అనుమతితో మోక్షారామం ఫౌండేషన్ పేరుతో సుమారు 25 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు స్మశానవాటికలో చేపట్టి అభివృద్ధి చేశారు. కాల్ అనుగుణంగా ఆయన కీర్తిశేషులు అయినారు. ప్రస్తుతం స్మశాన వాటికలో లైట్లు లేక చెత్తా చెదారంతో బోర్లు పనిచేయక అద్వాన స్థితిలో ఉంది. అది గమనించిన స్థానికులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ కు వినతి పత్రం అందజేసి సమస్యల గురించి వివరించారు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు స్థానికులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, రాము రాజ్ కుమార్ చందు పాల్గొన్నట్లు తెలిపారు.



# ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను విజయవంతం చేయండి

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఈనెల ఆగస్టు 12 నుంచి 31వ తేది వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ పిలుపునిచ్చారు.సోమవారం వరంగల్ లోని వివేకానంద కళాశాల ప్రాంగణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం రాక ముందు దేశ స్వాతంత్రమే లక్ష్యంగా 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ లోని లక్నో నగరంలో ఏర్పడిన మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఏఐఎస్ఎఫ్ చరిత్రలో నిలిచిందని, దేశ స్వాతంత్ర పోరాటంలో ఎంతో మంది యువ కిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని, నాటి నుంచి నేటి వరకు దేశ సమగ్రతపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావించి 90 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈనెల ఆగస్టు 12 తేది నుంచి 31వ తేది వరకు ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వార్షికోత్సవాలను విద్యార్థులు, అభ్యుదయవాదులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, మేధావులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శ్రేయస్ రాజు కళాశాల కమిటీ రమేష్ ప్రశాంత్ కిషోర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

## - రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ వి. పి. గౌతమ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మడిపల్లిలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, 31 వ డివిజన్ లో గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన గృహ నిర్మాణ శాఖ ఎండి.హనుమకొండ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి. గౌతమ్ అన్నారు.

సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లిలో నిర్మాణంలో ఉన్న పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్లను వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, అధికారులతో కలిసి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించి వాటి పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణానికి ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షల ను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కాబట్టి లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులన త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి బిల్లుల చెల్లింపునకు జరిగిన పనులకు పేమెంట్ చెల్లించే విధంగా ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత నిర్మాణ దశ ఫోటోలను అప్డేట్ చేయాలన్నారు. అదేవిధంగా హనుమకొండ నగరంలోని 31వ డివిజన్ న్యూ శాయంపేటలో పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి వీపీ గౌతమ్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ ఎండి వీపీ గౌతమ్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వివాహ శుభకార్యంలో పాల్గొని వరుడికి శుభాకాంక్షలు తెలిపిన

## వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారంవరంగల్ తూర్పు నియోజకవర్గంలో మర్రి వెంకటయ్య కాలనీ చెందిన బోయిడి ప్రసాద్ కుమారుడు నిఖిల్ కు అడ్వాన్స్ మ్యారేజ్ శుభాకాంక్షలు చెప్పిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.



# ముదిగొండలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహణ

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 11.

ముదిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తామని తెలిపారు. నులిపురుగులు శరీరానికి హానికరమై రక్తహీనత, పోషక లోపాలకు దారితీస్తాయని, ఈ మాత్రలు వాడడం వల్ల రక్తహీనత తగ్గి, శారీరకంగా, మానసికంగా పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని వివరించారు.మండల వైద్యాధికారిణి అంకం అరుణాదేవి మాట్లాడుతూ, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. తహసీల్దార్ సునీత ఎలిజబెత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి కూడా పిల్లలు తప్పనిసరిగా మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ముదిగొండ మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని అధికారులు తెలిపారు.



# టెన్నిస్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తా

## ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్

### ఘనంగా పంద్రాగస్టు టెన్నిస్ పోటీలు

### విజేతలు నాగయ్య, శ్రీధర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండలో టెన్నిస్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తానని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి. అజీజ్ ఖాన్ స్పష్టం చేశారు. సోమవారం హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జేఎన్ఎస్ స్టేడియంలోని టెన్నిస్ గ్రౌండ్లో పంద్రాగస్టు టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అజీజ్ ఖాన్ మాట్లాడుతూ జేఎన్ఎస్ స్టేడియంలోని టెన్నిస్ కోర్టులో ఫ్లడ్ లైట్లు,క్ల కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ జిల్లాను క్రీడా హబ్ గా ఏర్పాటు చేయాలని సంకల్పించిందని తెలిపారు. త్వరలోనే హనుమకొండలో స్పోర్ట్స్ స్కూల్, ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సన్నహాలు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ ప్యాట్రాన్ ఇవి శ్రీనివాస్ మాట్లాడుతూ హనుమకొండలో విస్తరిస్తున్న టెన్నిస్ క్రీడకు కావలసిన మౌలిక వసతుల ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టెన్నిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబు రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఘనంగా టెన్నిస్ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నల్ల సురేందర్ రెడ్డి, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి మాట్లాడుతూ జిల్లాలోని ఔత్సాహిక క్రీడాకారులను వెలుగులో తీసుకొచ్చేందుకు హనుమకొండలో ప్రతినెల ఒక టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు, ఈ పోటీలో ప్రథమ బహుమతి నాగయ్య(ఏసీపీ), శ్రీధర్ (ఆర్ ఐ) జోడి ప్రథమ స్థానంలో నిలవగా, శివ రాజ్, రోహిత్ జంట ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, ఏసిపి అంబటి నర్సయ్య, పాటర్న్ కె. రవిచంద్ర, కోశాధికారి సిరికొండ సుదర్శన్, ఉపాధ్యక్షులు కుంజు బిహారి, వెంకట్ నారాయణ, మల్లారెడ్డి, పెరుమాండ్ల వెంకట్, వినీల్, సాత్విక్, శివ రాజ్, వినయ్ వర్ధన్ రెడ్డి, కార్తీకుమారి, రడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# చరిత్రకెక్కని యోధుడు మొగిలయ్య గౌడ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



తెలంగాణా సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన చరిత్రకెక్కని యోధుడు బత్తిని మొగిలయ్య గౌడ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ లోని మొగిలయ్య హాల్ లో మొగిలయ్య ఫౌండేషన్ కార్యదర్శి కునూర్ రంజిత్ గౌడ్ అధ్యక్షతన బత్తిని మొగిలయ్య గౌడ్ వర్ధంతి కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో ఒక మైలు రాయి వంటిదాన్నారు. అలాంటి పోరాటంలో అమరులయినా వారిలో అగ్రగన్యుడు మొగిలయ్య గౌడ్ ఒకరన్నారు. అలాంటి వీరుని చరిత్ర పాలకులు మరిచారని విచారం వ్యక్తం చేశారు. కమ్యూనిస్ట్ పార్టీ లు సైతం ఆనాటి రాతల్లో చేర్చలేదని ఆరోపించారు.అటు నిజాంకు, ఇటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా త్రివర్ణ పతాకం ఖిలా వరంగల్ లో ఎగురావేసిన సాహసం ఒక్క మొగిలయ్య గౌడ్ కే చెల్లుతుందన్నారు.ఆయన వరంగల్ లోని మూడు కోటలకు ఒక కోట లాంటివాడని సమరయోధులు భూపతి కృష్ణమూర్తి పేర్కొనడం మొగిలయ్య గౌడ్ సాహసాన్ని అర్థం చేసుకోవచ్చన్నారు.ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మొగిలయ్య గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమం అధికారికంగా నిర్వహించాలని, పాఠ్యంశాల్లో మొగిలయ్య గౌడ్ చరిత్రను చేర్చాలని, వరంగల్ జిల్లాకు మొగిలయ్య గౌడ్ పేరును నామకరణం చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, పొశాల పద్మ గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, ఉమ్మగాని గణేష్ గౌడ్,గట్టు యుగంధర్ గౌడ్,గట్టు నరేష్ గౌడ్,మడిపెల్లి కృష్ణ గౌడ్, రావుల రమేష్ గౌడ్, కంకటి సాగర్ గౌడ్, గుర్రం ప్రభాకర్ గౌడ్, కునూర్ రాకేష్ గౌడ్, నాగపూరి బలరాం గౌడ్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు వారం లోగా పరిష్కారం చూపాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.
ప్రజల నుండి వినతులు స్వీకరించిన జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.
24 గం.లోగా శానిటేషన్ ఫిర్యాదులు పరిష్కారం చేయాలి.
వివిధ విభాగాలకు సంబంధించి 91 దరఖాస్తుల స్వీకరణ.

ప్రజావాణి ఫిర్యాదులకు వారం లోగా పరిష్కారం చూపాలని జీ డబ్ల్యూ ఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు సోమవారం ప్రజావాణికార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా విభాగాల ఉన్నతాధికారులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను వేగవంతం గా పరిష్కరిస్తూ పెండింగ్ లో ఉండకుండా చూడాలని, 24 గం.లోగా శానిటేషన్ విభాగానికి అందిన ఫిర్యాదు లు పరిష్కారం కావాలని, గార్బేజ్ బిన్ లు లిఫ్ట్ చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, వెంటనే అట్టి సమస్య పట్ల దృష్టి సారించాలని అన్నారు. శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పన్నుల విభాగానికి చెందిన ఈ వారం లో స్వీకరించిన ఫిర్యాదులు పెండింగులో ఉండకుండా వచ్చేవారం లోగా పరిష్కరించబడాలని తెలిపారు. ఓపెన్ ప్లాట్స్ లో పిచ్చి మొక్కలు చెత్త చెదారం ఉండడం వల్ల వర్షాకాలం నేపద్యం లో దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అలాంటి ప్లాట్ లను శుభ్రం చేసుకునేలా యాజమాన్యాలకు సూచించాలని తెలిపారు. ఈనెల 21 వరకు నగరం లో వివిధ ప్రాంతాల్లో బోనాలు పండుగలు జరుగుతున్న నేపద్యంలో సంబంధిత ఆలయ ల వద్ద ఎలక్ట్రికల్ శానిటేషన్ ఏర్పాట్ల తో పాటు డస్ట్, పారిశుద్ధ్యం నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు సమన్వయం తో పనిచేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భం గా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా. 1.ఇంజనీరింగ్....23 2.హెల్త్ %డ% సానిటేషన్.....11 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...09 4.టౌన్ ప్లానింగ్...445.హార్టికల్చర్.........026. ఎలక్ట్రికల్.....02 మొత్తం = 91 ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహీందర్ రవీందర్ రాడేకర్, సిహెచ్ ఓ లు రమేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెహికల్ ట్రాకింగ్ ఆప్ పై శానిటరీ ఇన్స్పెక్టర్ లకు అవగాహన అవసరం

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.
ఐ సి సి సి కేంద్రం లో వెహికల్ ట్రాకింగ్ తీరు పరిశీలన.
వెహికల్ షెడ్ ను ఆకస్మికంగా తనిఖీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.





వెహికల్ ట్రాకింగ్ అప్లికేషన్ ఆప్ పై శానిటరీ ఇన్స్పెక్టర్ లకు అవగాహన అవసరం అని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐ సి సి సి కేంద్రం ను కమిషనర్ ఆకస్మికం గా సందర్శించి వాహనాల ట్రాకింగ్ తీరును అధికారులు సిబ్బందిని అడిగి తెలుసుకొని సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ సానిటరీ ఇన్స్పెక్టర్లకు వెహికల్ ట్రాకింగ్ ఆప్ పై అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని నగర పరిధిలో ఉన్న అన్ని శానిటేషన్ వాహనాలను ఐదు జోన్లుగా విభజించి ఆయా జోన్లకు సానిటరీ ఇన్స్పెక్టర్ తో పాటు ఒక ఆపరేటర్ ను కేటాయించి సానిటేషన్ కు చెందిన వాహనాలు పనిచేస్తున్నాయా? లేదా? అట్టి వాహనాల కదలికలు గమనించాలని ఒక వేళ వాహనం లో కదలిక లేకపోతే ఎందుకు కదలడం లేదో అందుకు గల కారణాలను విశ్లేషించాలని ఒకవేళ మరమత్తులు అవసరమా తదితర విషయాలు నమోదు చేసుకోవాలని అన్ని శానిటేషన్ వాహనాల కండిషన్ (స్థితిగతులు) నమోదు చేసుకొని మంగళవారం లోగా సమగ్ర సమాచారం తో కూడిన రిపోర్ట్ తనకు అందజేయాలని కమిషనర్ అన్నారు.వెహికల్ షెడ్ ను ఆకస్మికం గా తనిఖీ. హన్మకొండ లోని బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ ప్రాంతంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇటీవల రెండు పడక గదుల ఇండ్లు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంతంలో గుడిసెలను తొలగింపజేసిన క్రమంలో అక్కడ సానిటేషన్ కు సంబంధించిన వాహనాలను పార్కింగ్ చేయాలని కమిషనర్ సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవికుమార్ మాధవి లత డి ఈ లు కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ ఏ ఈ లు సరిత ఫణి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక వర్గ పోరాటాలను ఉధృతం చేయాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏఐసీటియు జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశం ఎం సిపిఐ యూ పార్టీ జిల్లా కార్యాలయంలో సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన సమావేశం జరిగింది

ఈ కార్యక్రమంలో ఏఐసీటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి రాష్ట్ర నాయకులు నర్రా ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్య వాద పెత్తనాన్ని ఎండగడుతూ మన దేశ సార్వభవాన్ని కాపాడుకోవాలని కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు భారతదేశాన్ని తాకట్టు పెట్టే విధంగా ప్రయత్నం కొనసాగిస్తుందన్నారు ట్రంపు మన దేశంపై 50 శాతం శుంకాలను విధిస్తూ మరొకసారి దేశ ప్రజానీకాన్ని అధోగతి పాలు చేసే విధంగా బిజెపి ప్రభుత్వం ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు ఎంతో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రజా కార్మిక వ్యతిరేక పాలన కొనసాగిస్తుందన్నారు జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా విదేశీ కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతున్న పరిస్థితి వస్తుందన్నారు తద్వారా పేదరికం నిరుద్యోగం నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల వల్ల కార్మిక వర్గానికి ప్రజానీకానికి నడ్డి విరిసే పరిస్థితి దాపరిస్తుందన్నారు కార్మిక వర్గ పోరాటాలను ఉక్కు పాదంతో అణిచివేస్తూ 10 సంవత్సరాల కాలంలో ఎంతో పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్మిక వర్గాన్ని బానిసత్వం లోకి నెట్టి కార్పొరేటు శక్తులకు పెట్టుబడిదారులకు యాజమాన్లకు అనుకూలంగా చట్టాలను హక్కులను తయారు చేస్తుందన్నారు బిజెపి ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగాడుతూ కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎండి మా అశోక్ ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ ఎగ్గని మల్లికార్జున్ సహాయ కార్యదర్శి ఎండి మహబూబ్బాషా అడుప్ప యాదగిరి మార్త సుధా గణిపాక ఓదెలు తాటికాయల రత్నం నరసయ్య మాలి ప్రభాకర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




# రెండు పడకల గృహ సముదాయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్, కమిషనర్,

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం తిమ్మాపూర్ లో రెండు పడకల గదుల గృహ సముదాయాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయి లతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి పరిశీలించారు. 320 2%ఎష్ట్రని% సముదాయాన్ని త్వరలో ఇన్చార్జి మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చే ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు అందజేయుటకు గాను ప్రణాళికలు సిద్ధం చేయుటలో భాగంగా ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామిరెడ్డి, హౌసింగ్ పిడి గణపతి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, వార్డ్ నెంబర్ జ్యోతి ,ఎలక్ట్రిసిటీ ఏఈ, మున్సిపల్ ఏఇ, తదితరులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నులిపురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ధర్మారం జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ నులిపురుగుల మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా లక్ష 98 వేల మంది బాలబాలికలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్నట్లు చెప్పారు. ఒక సంవత్సరం నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నులి పురుగుల వల్ల ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తహీనత తదితర అనారోగ్య రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మాత్రలను తీసుకోవడం వల్ల రక్తహీనతను నిర్మూలించడంతో పాటు పోషకాహార ద్వారా వ్యాధినిరోధక శక్తిని మెరుగుపడుతుందని కలెక్టర్ కు తెలిపారు. ముఖ్యంగా ఈ నులిపురుగులు అపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నులి పురుగులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు.

చేతులు శుభ్రంగా కడుక్కొని ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. ఒకవేళ ఈ రోజు పొరపాటున సదరు మాత్రలు తీసుకొని వారికి మరల ఆగస్టు 18వ తేదిన మాప్-అప్ కార్యక్రమం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మాత్రల వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. జ్వరం ఉన్నపుడు ఈ మాత్రలను తీసుకోకూడదన్నారు. అనంతరం ధర్మారం అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి చిన్నారులకు స్వయంగా అల్బెన్డజోల్ మాత్రలు వేశారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిడబ్ల్యూ ఓ రాజమణి, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్, కొమురయ్య,తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపిడిఓ శ్రీనివాస్, డాక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామీణ యువతకు ఈ-కామర్స్ శిక్షణ విస్తరణ కోసం కృషి చేస్తున్న

## - వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గ్రామీణ యువతకు ఈ-కామర్స్ (ఆన్‌లైన్ వ్యాపారం) శిక్షణను మరింత విస్తరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖను కోరారు. ఈ విషయం పై ఆమె లోక్‌సభలో ఎంపీ ప్రశ్నించారు.ఈ మేరకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇచ్చారు. 2022-23లో వరంగల్‌లో 170 మంది యువతకు ఆన్‌లైన్ వ్యాపారం, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణలో 2025 జూలై వరకు 25 వన్ ధన్ వికాస్ కేంద్రాల ద్వారా 1,461 మందికి శిక్షణ ఇచ్చి, గిరిజన కుటుంబాలకు ఆదాయం పెంచమన్నారు. 2025-26లో 30 మందికి సౌర విద్యుత్ వ్యాపారంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మార్కెట్ యాక్సెస్ కోసం 2024 ఆగస్టు 13న ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (%ూచీణజ%), గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్ (%+వవీ%)తో ఒప్పందాలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. అలాగే 2023 సెప్టెంబర్ 4న మెటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణను బలోపేతం చేశామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఈ-కామర్స్ శిక్షణ మరింత విస్తరింప చేయాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. దీంతో యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, గ్రామీణ, గిరిజన యువతకు స్థిరమైన ఆదాయాన్ని అందించడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

# వల్లపు సీనయ్య కనబడటం లేదు

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం అందించండి

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన వల్లపు సీనయ్య గత నెల 5 తేదీ నుండి ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదని సీనయ్య బంధువులు దేవరకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు దేవరకొండ సీఐ భాస్కర్ రెడ్డి తెలిపారు. అతని ఆచూకీ తెలిసినవారు ఎక్కడైనా కనిపించినట్లయితే దేవరకొండ పోలీస్ స్టేషన్ లో 8712670154 ఫోన్ కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో సాకారం కానున్న ఎల్లారెడ్డి ప్రజల బస్ డిపో కల

మూడు దశాబ్దాల ఎల్లారెడ్డి వాసుల కళా సహకారం దిశగా తొలి అడుగు.

ఎల్లారెడ్డి ప్రజల చిరకాల వాంఛ దిశగా కృషి చేస్తున్న శాసనసభ్యులు మదన్మోహన్ కు అభినందనల వెల్లువ.

గత నెలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్లారెడ్డి బస్ డిపో దిశగా ఆలోచిస్తున్నామని తెలియజేశారు.

పండుగ వాతావరణం నెలకొన్న ఎల్లారెడ్డి పట్టణం

శాసనసభ్యులు మదన్మోహన్ కు ప్రశంసల వెల్లువ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డిలో బస్ డిపో ఏర్పాటు కోసం సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి ఎమ్మెల్యే మదన్ మోహన్ వినతిపత్రం అందజేశారు. ఇటీవల 5 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త బస్ స్టాండ్‌ను నిర్మించి ప్రజల వినియోగానికి అందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ నియోజకవర్గంలో ప్రజా రవాణా సౌకర్యాలను విస్తరించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిశారు. ఈ సందర్భంగా బస్సుల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి వెంటనే స్పందించి, బాన్సువాడ మరియు కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్లకు ఆదేశాలు జారీ చేసి, ఎల్లారెడ్డికి 10 అదనపు కొత్త బస్సులను కేటాయించారు. ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గానికి 10



కొత్త బస్సులు రానున్నాయి.

మూడు దశాబ్దాల క్రితం డిపో నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో బస్ డిపో ఏర్పాటు ఎల్లారెడ్డి ప్రజల ఎన్నో ఏళ్ల కల.


kar Garu,
Transport & BC Welfare Departments,
ngana.

MD / TGSRTC
Please Examine And Plan for New Buses

iction of 10 new buses to Yellareddy Assembly Constituency -

*********

e to the subject above cited, I am writing to bring to your kind rtage of buses plying on various routes in Yellareddy Assembly l rural and semi-urban areas under my constituency are facing e due to inadequate public transport facilities, particularly for dents, and senior citizens.

gracious visit to Yellareddy town on 24.06.2025 for the newly constructed Bus Stand, you had kindly assured me that tment would allocate 10 new buses to our constituency to shortage. I request you to kindly expedite the sanction and buses at the earliest so that the public may benefit without

ction in this regard will go a long way in improving the public he constituency and will be deeply appreciated by the people

With Regards,

Yours sincerel

అవసరమైన అన్ని అనుమతులు సిద్ధంగా ఉండగా, ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి వినతిపత్రం అందజేయగా వారు సానుకూలంగా స్పందించారు. టి జి ఆర్ టి సి. ఎండికి ఎల్లారెడ్డిలో బస్ డిపో నిర్మాణంపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.

## ఎల్లారెడ్డి ఎమ్మార్వో ప్రేమ్ కుమార్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు నాయకులు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి.**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఎల్లారెడ్డి ఎమ్మార్వో ప్రేమ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పా నాయకుడు కంటి పద్మారావు పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది.





## ధైర్యంగా ముందుకు సాగాలి - ఎస్.ఐ రాజశేఖర్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో సోమవారం షీ టీం అధ్వర్యంలో ఎస్.ఐ రాజశేఖర్, షీ టీం ఎస్.ఐ ఉష విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఎస్ఐ ఉష మాట్లాడుతూ మహిళలు, యువతులు, విద్యార్థినులను వేధింపుల నుండి రక్షించేందుకే షీ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, పాఠశాలలు, కళాశాలలు ఇతర బహిరంగ ప్రదేశాలలో తాము మఫ్టీలో ఉంటూ ఆకతాయిల ఆగడాలను అరికట్టడమే షీ టీమ్స్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ వాట్సాప్ నెంబర్ కు సమాచారం అందించాలని కోరుతూ సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అనంతరం ఎస్.ఐ రాజశేఖర్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో చదువుపై దృష్టి సారించాలని విద్యార్థినిలు రక్షణ బాధ్యతను పోలీసులు తీసుకుంటారని అన్నారు. ఆపద సమయంలో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని, షీ టీమ్ సేవలను సద్వినియోగం చేసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.మంజుల, జి.రమాదేవి, మందమర్రి పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుకి ఘనంగా సన్మానం చేసిన నాయకులు

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్**

హైదరాబాద్ బషీర్ బాబు ప్రెస్ క్లబ్ లో మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు అధ్యక్షులు బి ఎన్ రమేష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది వికలాంగుల మహాగర్జన సభను దృష్టిలో పెట్టుకొని ప్రెస్ మీటింగ్ పెట్టడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వికలాంగులకు 4000 ఇస్తానని 4000 ఇస్తానని వితంతువులకు మరి వృద్ధులకు 6000 ఇస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడు కానీ మాట నిలబెట్టుకోకపోవడం సిగ్గుచేటు ఇప్పుడైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోమని కోరుతున్నాం సెప్టెంబర్ మూడున హైదరాబాదులో వికలాంగుల మహా గర్జన సభ జరగబోతుంది ఈ సభ విజయవంతం చేయగలరని కోరుతున్నాం మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగయ్య చిట్యాల సాయన్న ఈ ప్రెస్ మీటింగులో పాల్గొనడం జరిగింది.






## వేమలవాడ ఎస్టిఓ పరిధిలోని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు ఆగస్ట్ 20 లో హాజరు కావలెను

- వేములవాడ మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘం అద్యక్షులు తడగొండ సత్తయ్య

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేమలవాడ ఎస్టిఓ పరిదిలోని (5) మండలాల వేములవాడ అర్బన్ వేములవాడ రూరల్ చందుర్తి రుద్రంగి బోయినపల్లి టిఎస్ జిఆర్ఈఏ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు 75 సం నుండి 85 సంవత్సరాలు వారు తమ ఆదార్ కార్డు మరియు పాన్ కార్డు మరియు బ్యాంక్ పాసుబుక్ మరియు పెన్షన్ బుక్ ఓరిజినల్ కార్డు తో వేములవాడ ఎస్టిఓ వద్ద 20 ఆగస్టు లోగా హాజరు కాగలరని వేములవాడ మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘం అద్యక్షులు తడగొండ సత్తయ్య మరియు ప్రధాన కార్యదర్శి చల్లా సతయ్య ఫైనాన్స్ కార్యదర్శి తిరుపతి మరియు అసోసియేట్ అధ్యక్షుడు వాసాల విఠల్ ఉపాధ్యక్షులు తాటికొండ శంకరయ్య ఇప్పపూల దేవయ్య మరియు ఇతర సంఘ సభ్యులు తెలియుజేసినారు తేది 20 ఆగస్టు లోగా ఎస్టిఓ వద్ద హాజరు కానివారి ఆగష్టు నేల పెన్షన్ మంజురి కాదు వేములవాడ అని (టిఎస్జిఆర్ఈఏ) విశ్రాంత ఉద్యోగుల సంఘం తెలియజేసినారు

## సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్న నీటిపారుదల శాఖ అధికారులు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పలు ఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ కలికోట నుండి కుడి ఎడమ కాల్వల నిర్మాణ పనులు మల్కాపేట రిజర్వాయర్ ఎడమ కాలువ కోసం భూ సేకరణ వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి ప్రోజెక్టు పనులు కోనరావుపేట మండల పరిధిలోని లచ్చాపేట తండా రిజర్వాయర్ కాలువ పనులు చందుర్తి మండల పరిధిలోని ఆశిరెడ్డిపల్లి కొచ్చేరువు సనుగుల ఎర్ర చెరువు పటేల్ చెరువులొకి నిటితో నింపే ఏర్పాట్లు తదితరాంశాలపై చర్చించారు ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు ప్రాజెక్టుల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షిస్తూ ఎలాంటి ఆలస్యం లేకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు అలాగే రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు సాగునీటి ప్రాజెక్టుల అమలులో పారదర్శకత పాటించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకత పెరగడమే లక్ష్యంగా పని చేయాలన్నారు ఈ సందర్భంగా అధికారుల నుండి ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సమావేశంలో సీఈ సుధాకర్ రెడ్డి ఈఈ సంతు ప్రకాష్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.





## వేములవాడ రాజన్న ఆలయ ధర్మశాలలను తనిఖీ చేసిన ఆలయ ఈఓ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి దేవస్థానం కు సంబంధించి భీమేశ్వర సదన్ వసతి గదుల సముదాయం జాతర గ్రౌండ్ నందు గల గదుల విచారణ కార్యాలయము ఇతర ధర్మశాలలలో ఆలయ ఈఓ శ్రీమతి రాధాబాయి ఆదివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ నిర్వహించి అక్కడి పని తీరు పర్యవేక్షించారు ఇందులో భాగంగా గదులకు సంబంధించిన డైలీ కలెక్షన్ రిపోర్టు డిసిఆర్ రూమ్ లకు సంబంధించిన రశీదులు భక్తులకు కేటాయించిన రూముల వివరములు ఈ టికెటింగ్ ద్వారా రశీదు జనరేట్ చేయు పద్ధతి మున్నగువన్నీ పరిశీలించారు ఈఓ రాదా బాయి తో పాటు వసతి గదుల విభాగ సహాయ కార్యనిర్వహణాధికారి జి.అశోక్ పరిశీలకులు పి.వంశీ మోహన్ ఇతర ఉద్యోగ సిబ్బంది ఉన్నారు





## ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం గండివేట్ తండాలో తీజ్ పండుగ వేడుకలో పాల్గొన్న :ఎమ్మెల్యే మదన్ మోహన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ గాంధారి మండలం గండివేట్ తండాలో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు గ్రామస్థులు ఎమ్మెల్యేని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ తీజ్ పండుగలో పాల్గొంటున్నామని ఎమ్మెల్యే గారు గుర్తు చేసారు తీజ్ పండుగ ముఖ్యంగా వర్షాకాల ఆరంభంలో పంటలు సమృద్ధిగా పండాలని కుటుంబ సౌభాగ్యం కలగాలని కోరి జరుపుకునే సాంప్రదాయ హిందూ పండుగ ముఖ్యంగా మహిళలు వరుణ దేవుని ఆశీర్వాదాల కోసం వ్రతాలు పాటిస్తూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఈ వేడుకను నిర్వహిస్తారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ప్రత్యేకంగా ప్రార్థనలు చేసి %-% ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురవాలి రైతుల పంటలు మంచి దిగుబడి ఇవ్వాలి వారికి మంచి లాభాలు అందాలి అని కోరుకున్నారు అలాగే %-% తీజ్ పండుగ మా గిరిజన గ్రామీణ సాంప్రదాయాల ఆత్మను ప్రతిబింబించే వేడుక ఈ ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత, ఆనందం పరస్పర సహకారం పెంపొందిస్తాయిఅని అన్నారు





# విద్యుత్ వినియోగదారుల సమస్యలకు పరిష్కార వేదిక..!

## - ట్రాన్స్కో ఏ డి ఈ ప్రసాద్ రెడ్డి

నీలగిరి వార్తఎల్లారెడ్డి :



ఎల్లారెడ్డి సబ్ డివిజన్ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు పరిష్కార వేదికను మంగళవారం వి కె వి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేస్తున్నామని ఏ డీ ఈ ప్రసాద్ రెడ్డి, విద్యుత్ ఏఈ వెంకటస్వామి లు శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకే పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్నామని ఏ డి ఈ ప్రసాద్ రెడ్డి, ఏఈ వెంకట స్వామి లు తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పట్టణంలోని ఎన్పీడీసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఈ వేదిక నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

కరెంట్ బిల్లులకు సంబంధించిన సమస్యలు ,లో వోల్టేజ్ సమస్యలు, మీటర్ రీడింగ్, కొత్త కనెక్షన్లకు సంబంధించిన సమస్యలు ను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి, నాగిరెడ్డి మండలాల పరిధి లోని గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు కొరకు సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ అధికారులు ఉంటారని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి వ్యవసాయ అధికారి నదిమొద్దిన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి



రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలని ఎల్లారెడ్డి వ్యవసాయ అధికారి నదిమొద్దిన్ రైతులకు సూచించారు. ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 జూన్ మాసంలో కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఇప్పటివరకు రైతు బీమా కొరకు దరఖాస్తు చేయని రైతులు ఆగస్టు 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అంతేకాకుండా ఇంతకుముందు రైతు బీమా దరఖాస్తు చేసుకున్న రైతులు నామిని మార్పు కొరకు కూడా ఆగస్టు 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతు బీమా కు కావలసిన ధ్రువపత్రాలు 1 దరఖాస్తు ఫారం, 2 రైతు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, 3 రైతు ఆధార్ కార్డు జిరాక్స్, 4 నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లు రైతు బీమా పత్రానికి జతసేసి వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలి అన్నారు. ఆధార్ కార్డులో 18 నుండి 59 సంవత్సరాల వయసున్న రైతులు మాత్రమే రైతు బీమాకు అర్హులని పేర్కొన్నారు.రైతు బీమా కు దరఖాస్తులు చేసుకునే వ్యక్తులు తప్పనిసరిగా వారే వచ్చి నమోదు చేసుకోవాలన్నారు.

# చందుర్తి మండలం లో ఎరువుల కోసం రైతులు పడిగాపులు

## చందుర్తి రైతు సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లో ప్రొద్దున నుండి మండల కేంద్రం లో ఉన్న సహకార సంఘము మరియు సనుగుల సహకార సంఘం వద్ద యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టి రైతులు బారులు తీరారు యూరియా బస్తాల కోసం పడిగాపులు కాస్తున్నారు ఉదయం తెల్లవారుజాము నుండి రైతులు రాత్రి వరకు ఎరువుల కొరకు పడిగాపులు కావాల్సిన పరిస్థితి వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వంలో రైతులకు సకలంలో ఎరువులు అందాయని రైతులందరూ సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంటున్నారు కొద్ది రోజులుగా ఎరువులు కోసం రైతులు గ్రామాల్లో పడి గాపులు కావలసిన పరిస్థితి ఏర్పడింది

ఈ సందర్భముగా రైతు సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం లో రైతులకు ఎరువులు అందించడం లో ప్రభుత్వం విఫలం అయినదని మండిపడ్డారు మేము ఎక్కడ కూడా రాజకీయం చేయటం లేదని పార్టీల లకు అతీతంగా రైతుల కు ఎటువంటి ఇబ్బందులు ఉన్న పోరాటం చేస్తానని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచి రైతులకు ఎరువులు అందించాలని కోరారు రైతులు ధర్నాలు చేసే వరకు చేసుకోవద్దని సూచించారు రైతులు గనుక రోడ్లు ఎక్కే పరిస్థితి వస్తె ఎ ప్రభుత్వాలు బతికి బట్ట కట్టినట్టు చరిత్రలో లేదని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలం లో రైతులకు ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు నిన్న గాక మొన్న రుద్రంగిలో ఎరువులు సకాలంలో రావడం లేదని మీడియా లో మాట్లాడితే వారిని భయభ్రాంతులకు గురిచేసి విలేకర్ల మీద బురద జల్లే ప్రయత్నం చేశారు అలా చేయటం సిగ్గు సేటు అని భావిస్తున్నామన్నారు





# కనీసం రైతులకు యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉంది

**కాంగ్రెస్ ప్రభుత్వంలో సమైక్య రాష్ట్ర పరిస్థితులు పునరావృతం అవుతున్నాయి**

**అన్నదాతలకు మద్ధతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతాం**

**యూరియా సమస్యపై ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టతనివ్వాలని డిమాండ్**

**బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు డిమాండ్**

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రైతులకు కనీసం పంటకు నీరు అందించకపోగా ఆరుగాలం కష్టపడి సాగు చేసుకున్న పంటలకు యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు మండిపడ్డారు సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెలకొన్న యూరియా సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడంతో పాటుగా రైతుల అవసరాలకు సరిపడే విధంగా సరఫరా చేయాలని డిమాండ్ చేసారు జిల్లాలో సాగు విస్తీర్ణం పంటల వివరాలు సేకరించి అవసరమయ్యే ఎరువులపై ముందస్తు ప్రణాళిక చేయాల్సి ఉంటుందని సూచిస్తూ జిల్లా లో ముందస్తు ప్రణాళిక చేయకపోవడం వల్లే బస్తా యూరియా కోసం గంటల తరబడి అర్ధరాత్రి వరకు వేచి ఉండాల్సిన పరిస్థితులకు కారణమైన యంత్రాంగంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు గత నాలుగైదు రోజులుగా అన్నదాతలు యూరియా కోసం నానా అవస్థలు పడుతుంటే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఘాటుగా విమర్శించారు. నాలుగు రోజుల క్రితం ఆయన సొంత గ్రామం రుద్రంగిలో యూరియా కోసం అన్నదాతలు దాదాపు పది గంటల పాటు నిరీక్షణ చేసిన విషయం తెలిసి కూడ ఆయన స్పందించక పోవడం బాధకరమన్నారు. ఈ సమస్య బయటకు రాగానే ఒక విప్‌గా యుద్ధప్రాతిపదికన కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి.. జిల్లాకు కావాల్సిన యూరియా ఎంత? ఎంత వచ్చింది? ఇంకా ఎంత రావాల్సి ఉంది.. అలాగే కొరత ఏర్పడేందుకు కారణాలు ఏమిటీ?లోపాలు



ఎక్కడున్నాయి? అనే అంశాలను లోతుగా పరిశీలించి పరిష్కారం చేయాలి అని చల్మెడ లక్ష్మీనరసింహారావు డిమాండ్ చేశారు

# ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశంతో కొనసాగుతున్న రెండో వార్డ్ లో అభివృద్ధి పనులు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

గత నాలుగైదు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పోచమ్మ గుడి డౌనల్ వద్ద... రిపోర్టర్ అమృత్ ఇంటి వద్ద పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ సమస్యను వర్షపు నీటి సమస్యను... పరిష్కరించాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ని కోరగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇవాళ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది. రెండవ వార్డ్ కాలనీవాసుల తరఫున ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కుశలకంటి మహేష్ కుమార్ పాల్గొనడం జరిగింది.



# శ్రావణ మాసం మూడో సోమవారం సందర్భంగా భీమేశ్వరఅలయంలో వైభవంగా మహాలింగార్చన

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి అనుబంధ అలయమైన శ్రీ భీమేశ్వర ఆలయ సన్నిధిలో శ్రావణ మాసం మూడో సోమవారం సందర్భంగా మహా లింగార్చన పూజ కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు ముందుగా 365 జ్యోతులను లింగాకారంలో వెలిగించి విశేష పూజలు గావించారు స్వామి వారిని శోభాయమానంగా ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు శ్రావణ మాస మూడో సోమవారం సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష పూజలు చేసినట్లు అర్చక స్వాములు వేద పండితులు తెలిపారు ఆలయ ఈఓ శ్రీమతి రాధాబాయి మహాలింగార్చన కార్యక్రమంలో పాల్గొని జ్యోతిలు వెలిగించారు వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్ అనుబంధాలయ పర్యవేక్షకులు ఊడెపు వెంకట ప్రసాద్ ఆలయ ఇన్స్పెక్టర్ టి రాజేశ్వరరావు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.





# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులను కలిసిన కళాకారులు

## - తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి బృందం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండిసంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకముగా కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కండువతో సత్కరించి రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేయమైనది ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి జాతీయ స్థాయి సీనియర్ గాయకులు తెల్లం మురళి మధు ఉద్యమ కళాకారుల విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఎల్లయ్య రంగస్థల కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలు సమ్మిరెడ్డి జిల్లా కోశాధికారి నల్లగొని రమేష్ అసోసియేషన్ కరీంనగర్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి సీనియర్ నాయకులు శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు మహిళా కళాకారిణి సత్రం సరిత గాయని కళాకారులు తదితరులు పాల్గొన్నారు





# వేములవాడలో శత(100)వార హనుమాన్ చాలీసా యజ్ఞ మహెూత్సవం

## వేములవాడ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి సన్నిధానంలో హనుమాన్ భక్తుల ఆరాధనకు మరో అద్భుత ఆధ్యాత్మిక వేడుక సిద్ధమవుతోంది హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం జరుగుతున్న హనుమాన్ చాలీసా పారాయణం 99 వారాలు విజయవంతంగా పూర్తి చేసుకొని రాబోయే ఆగస్టు 12వ తేదీ మంగళవారం 100వ వార మహెూత్సవంగా ఘనంగా జరగనుంది ఉదయం నగర సంకీర్తనతో ప్రారంభం మంగళవారం ఉదయం 8 గంటలకు శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి ముందు నుండి శ్రీ భీమేశ్వర ఆలయం వరకు నగర సంకీర్తన నిర్వహించనున్నారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రధాన కార్యక్రమంగా 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరగనుంది భక్తుల విశేష పాల్గొనాలని పిలుపు హిందూ ఉత్సవ సమితి సభ్యులు మోటూరి మధు గడప కిషోర్ రావు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ఈ మహా పారాయణంలో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుకుంటున్నాం" అని హిందూ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు ప్రసాద వితరణ మహెూత్సవం అనంతరం భక్తులకు మహా ప్రసాద వితరణ నిర్వహించ బడుతుంది ఈ ప్రత్యేక వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించాల్సిందిగా నిర్వాహకులు మోటూరి మధు గడప కిషోర్ రావు కొక్కు గోపాల్ తదితరులు ఆహ్వానం పలికారు.



# టౌన్ ప్లానింగ్ అధికారి పై ప్రజావాణి లో ఫిర్యాదు

- హుజురాబాద్ పట్టణంలో పుట్ట గొడుగుల్లా అక్రమఅనుమతులు లేని నిర్మాణాలు
- సెట్ బ్యాక్ తీసుకోకుండా వందల నిర్మాణాలు
.ప్రభుత్వ ఆదాయానికి గండి చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి
- ఫిర్యాదు కు స్పందించి విచారణ కు ఆదేశించిన అదనపు కలెక్టర్
- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్





**నీలగిరి వార్త ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 11**

హుజురాబాద్ పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే గారికి ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా తమ ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా మరియు సెట్ బ్యాక్ తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని మరియు కొన్ని నిర్మాణాలు పురపాలక సంఘం నుండి అనుమతులు పొందిన నిర్ణీత స్థలంలో కాకుండా కొద్ది స్థలానికి అనుమతులు పొంది తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు గడిచిన సంవత్సర కాలంగా యదేచ్ఛగా పుట్ట గొడుగుల్లా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు అని ఇట్టి విషయమై పురపాలక సంఘం హుజురాబాద్ కమిషనర్ గారికి సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు అని మున్సిపల్ అధికారుల తీరు చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తోంది తెలిపారు ఈ క్రమంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా తప్పకుండా విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఈ విషయం పై విచారణ జరపాలని మున్సిపల్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకునేంత వరకు ఉన్నత అధికారులకు సంబంధిత మంత్రి గారికి ఫిర్యాదు చేస్తూనే ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సన్మానించిన బండారు సుజాత శేఖర్

## వనం చంద్రమౌళి మనవడిని సన్మానించిన బండారు సుజాత శేఖర్

**దేవరకొండ నీలగిరి వార్త**

ఉన్నతమైన లక్ష్యాలతో అనుకున్న లక్ష్యాలను చేరడం కోసం ప్రాథమిక విద్యతోపాటు ఉన్నత విద్యలో మెరుగైన ప్రతిభను కనబరచాలని బండారు సుజాత శేఖర్ అన్నారు. బతుకమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనం చంద్రమౌళి కుమారుడు వనం గంగాధర్ కుమారుడు వనం పవన్ కుమార్ ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనం పవన్ కుమార్ ను బండారు సుజాత శేఖర్ దంపతులు సిల్వర్ కాయిన్ మెమోటోతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నవోదయ జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 11,**

నారాయణఖేడ్: లో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధార్థ్ గారి జన్మదిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్, వివేకానంద స్వామి, అనిల్, పాండు, రమేష్, చందు స్వామి తదితరులు పాల్గొన్నారు



# చారగొండకు చేరిన యాదవుల రేజాంగ్ లా కలశ యాత్ర

**దేవరకొండ నీలగిరి వార్త**

నాగర్ కర్నూల్ జిల్లా చారగొండకు సోమవారం యాదవుల రేజాంగ్ లా కలశ యాత్ర విచ్చేయడంతో చారగొండ యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరై స్వాగతం పలికారు. విచ్చేయుచున్న సందర్భంగా యాత్రను విజయవంతం చేయాలని అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కన్వీనర్ జక్కుల శ్రీనయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ చారకొండ పట్టణ పురవీధుల గుండా యాత్ర కొనసాగి సాగిందని ఆయన తెలిపారు. భారత యాదవ సైనిక వీరులు 114 మంది వీరమరణం పొందిన ప్రదేశం రేజాంగ్ లా అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బయలుదేరినటువంటి ఈ యాత్ర లో యాదవ సోదరులు పెద్ద ఎత్తున హాజరై పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో చారకొండ మండల కార్యదర్శి డాక్టర్ పెద్దలు యాదవ్, చారకొండ గ్రామ అధ్యక్షులు కాగుల శ్రీను యాదవ్, వల్లం ఎల్లయ్య యాదవ్, కాగుల తిరుపతయ్య యాదవ్, కుందారపు తిరుపతయ్య యాదవ్, కాగుల శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# నిత్యదాతకు గజమాలతో సన్మానం

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 11,**

నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ నిర్మాణం నుండి సహకరించిన నారాయణి మెగా షాపింగ్ మాల్ నారాయణఖేడ్ ఓనర్స్ చిప్ప అనంత అండ్ బ్రదర్స్ ని ఆలయ కమిటీ బాధ్యులు సోమవారం గజమాలతో సత్కరించారు. శ్రావణమాసం మూడవ సోమవారం ఉదయం శ్రీ చంద్రమౌళీశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం, మహా హారతి, పుష్పాభిషేకం, హనుమాన్ చాలీసా, భగవద్గీత పారాయణ తదితర కార్యక్రమాల్ని చిప్ప సరిత విట్టల్ దంపతులు, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు నారాయణి మెగా షాపింగ్ మాల్ చిప్ప అనంతం అండ్ బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, శ్రీ భక్త మార్కండేయ కమిటీ సభ్యులు,భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిలిపివేసిన వేతనాల కోసం ఆశా వర్కర్ల ఆందోళన

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

నిలిపివేసిన జీతాలను వెంటనే ఇవ్వాలంటూ ఆశ వర్కర్లు సోమవారం పీహెచ్సీ వద్ద ఆందోళన చేపట్టారు. చీడికాడ పీహెచ్సీ పరిధిలోని కోనాం సభ సెంటర్ లో పనిచేస్తున్న ఆశా వర్కర్లు గరిసింగి లక్ష్మి ,సిరగం మల్లేశ్వరి కిరెండు నెలలు జీతాలు నిలిపివేశారని,సిరిజాం సబ్ సెంటర్లో యడ్ల దేవి, ఎం చెల్లెమ్మ లకు జూన్ నెల జీతం నిలిపి వేశారన్నారు. ఎటువంటి కారణం లేకుండా నలుగురికి జీతాలు నిలిపివేయడంతో సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దేవుడు నాయుడు మాట్లాడుతూ ఆశ వర్కర్లతో గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వాలు విపరీతంగా గొడ్డి చాకరి చేయించుకుంటుందన్నారు. జీతాలు లేకపోయినా 15 ఏళ్ళ పాటు ప్రజలందరికీ సేవలు అందిస్తున్నారని, గత ప్రభుత్వం గౌరవ వేతనం ఏర్పాటు చేసిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కార్మికులపై విపరీతంగా వత్తిడీలు పెంచుతూ మానసికంగా తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. సభ సెంటర్ పేరుతో ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కేంద్రాల వద్ద ఉంచుతున్నారన్నారు. వీటితోపాటు సబ్ సెంటర్లో రూములు తుడిపించడం కుర్చీలు మోయించడం, బాత్రూములు కడిగించడం వంటి పనులు చేయిపించడం సిగ్గుచేటన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చీడికాడ ప్రభుత్వ ఆసుపత్రి పై దృష్టి సారించాలని,సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల దేవి, మల్లేశ్వరి, లక్ష్మి, చిన్నమ్మలు, కొండమ్మ, కామాక్షి, పార్వతి పాల్గొన్నారు.




# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు రమేష్

**గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 11:**

మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దొడ్డి లక్ష్మమ్మ ( 55) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుడైన గట్టుపల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ (రవి) మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ? 5000 /రూపాయల నగదును ఆర్థిక సాయం గా అందజేశారు. సమాజంలో ఎంతో కొంత సహాయం తోపాటు సేవ చేయడంతో ఎంతగానో తృప్తి లభిస్తుందని, అందరూ బాగుండాలి అందులో మనం ఉన్నప్పుడే సంతోషం దొరుకుతుందని చెప్పారు. ఇలాగే సేవలు చేస్తూ ముందుకు వెళ్తానని తెలిపారు.వీరి వెంట పరామర్శించిన వారిలో యాదగిరి రెడ్డి, గాలయ్య, సునీల్, యాదయ్య, భాస్కర్, రాము తదితరులు ఉన్నారు.



# పలు బాధితుల కుటుంబలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజక వర్గంలోని చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన కట్కూరి ఏలీయా తండ్రి కట్కూరి దేవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా చందుర్తి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దీకొండ తిరుపతి రావు కుమారుడు "దీకొండ రాజు" (30)ప్రమాద వశాత్తూ మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సంటి బాపూరావు మాజీ సర్పంచ్ చిలుక అంజిబాబు మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య బైరగోని రమేష్ గౌడ్ బోడిగే అనిల్ బద్దం బాపురెడ్డి వట్టిమళ్ళ లస్మయ్య సిరిగిరి సుధాకర్%ం% ఏఎంసి డైరెక్టర్ సిరికొండ మల్లయ్య ప్యాక్స్ డైరెక్టర్ రవి బొడిగే అనిల్ చింతకుంట భూమయ్య పరుశురాం ప్రవీణ్ ప్రశాంత్ తదితరులు.



# తమ్ముడు అక్కకి మధురానుబంధానికి ప్రతీక రాఖీ పండుగ.. శుభాకాంక్షలు

**యెమ్మిగనూరు నీలిగిరి వార్త (11 ఆగస్టు )**

క్షేమంగా ఉండాలని అక్కకి.. చెల్లికి అండగా ఉంటానని అన్న.. కొండంత ప్రేమను పంచే పండుగ రక్షాబంధన్ శుభాకాంక్షలు.. తెలుపుతూ ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుపుకుంటే వచ్చేది అనుబందం పేగు పంచుకొని పుట్టేది రక్త సంబంధంరాఖీ కట్టి కలుపుకునేది అనుబంధం ఏది లేకపోయినా కలిసి ఉండేది రక్తసంబంధం తల్లి గర్భంలో పుట్టినాడే కట్టుకున్నారు రక్త బందన్ ఎవ్వరి విడదీయలేని పేగు బంధం తోబుట్టువులకు రక్షణ బంధమే రక్తసంబంధం దానికంటే మించిందేమీ కాదు రాఖీ బంధం కోపతాపాలతో దూరమైన బంధాలను కలుపుకోవడానికి ఇది ఒక సందర్భం రక్షాబంధన్ శుభాకాంక్షలు

- గుండు పోగుల నేపాల్



# పలాసయ మొక్కలసాగుతో ఆర్థిక పురోగతి - సర్పంచ్ పాంగి సునీత

**డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**



పలాస యమొక్కల పెంపకంతో మరింత ఆర్థిక పురోగతి సాధించగలమని, గసభ పంచాయితీ సర్పంచ్ సునీత మండలంలో ని గసబ పంచాయతీ లోగిలి గ్రామ గిరిజన రైతులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలు, సిల్వర్ ఓ క్, టేకు, మహాగని, పనసవంటి మొక్కలను సుమారు 80 ఎకరాల రైతులకు సోమవారం పంపిణీ చేసినట్లు సర్పంచ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండ్ల మొక్కలు, కాఫీ, మిరియాల పంటల ద్వారా అధిక లాభం పొందవచ్చనీ చెప్పారు. నీడ నిచ్చే మొక్కలు పెంచి కాఫీ పంటలు అభివృద్ధి చేసుకోవాలని ఆమె కోరారు. ప్రతి ఒక్క రైతు ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్రా మహదేవ్, మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్, వార్డ్ మెంబర్ పాంగి. సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ పడనాయిక్ రాజేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతిమ, వసంతి, కాఫీ లైజన్ వర్కర్ పాంగి. శివ, హార్టికల్చర్ బలరాం పాల్గొన్నారు.